ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మెదక్
20
బుధవారం 30 ఆగస్టు 2017





చెట్లను పెంచే బాధ్యత

ప్రతి ఒక్కరూ

తీసుకోవాలి

- ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు మొక్కలు నాటాలి
- అంసానిపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలన
- కలెక్టర్ భారతిహోళికేరి

4

అంసానిపల్లిలో మొక్కను నాటుతున్న కలెక్టర్

రానురాను పల్లెటూళ్లనుంచి పట్టణాలకు వలసలు పెరిగిపోతున్నాయి. అక్కడ మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు లేకపోవడమే ప్రధాన కారణం. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు స్మార్ట్ సిటీల తరహాలో కేంద్రం స్మార్ట్ విలేజ్‌ల అభివృద్ధి 'శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జాతీయ రూర్బన్ మిషన్'ను చేపట్టింది. స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుని గ్రామ సమూహాలను అభివృద్ధి చేయడం, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ పథకం ముఖ్యోద్దేశం. రానున్న రోజుల్లో దశలవారీగా రూ.32 కోట్లను గ్రామాలకు వెచ్చించనున్నారు.

5



పాపన్నపేట గ్రామం

పల్లెలకు పట్టణ కాంతులు

- స్మార్ట్ విలేజ్‌ల అభివృద్ధిని చేపట్టిన కేంద్రం
- శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జాతీయ రూర్బన్ మిషన్‌కు పాపన్నపేట మండలం ఎంపిక
- రూ.32 కోట్లతో మౌలిక వసతుల కల్పన ఉపాధి అవకాశాలపై శిక్షణ
- నేటి నుంచి ఇంటింటి సర్వే

గిరిపుత్రులకు రుణాల

పండుగ

- ట్రైకార్ ద్వారా జిల్లాకు రూ. 661.54 లక్షలు మంజూరు
- 385 మంది లబ్ధిదారులకు రూ.442.20 లక్షలు
- బ్యాంక్ లోన్ రూ. 219.34 లక్షలు
- సెప్టెంబర్ 15 వరకు గడువు
- ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

4 లో

కొడుకును దుబాయికి సాగనంపి..

మృత్యులోకాలకు

కారు బోల్తా పడి తల్లి అక్కడికక్కడే మృతి

రామంతాపూర్‌లో ఘటన

3 లో

సీఎం ఇలాకాలో ఈ గలీజేంది?

- ఏం తేడాలొచ్చినా పదవులుండవు జాగ్రత్త
- ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి హెచ్చరిక
- తూప్రాన్‌లో 4 గంటల సుడిగాలి పర్యటన
- డ్రైనేజీ, ఇంటర్నల్ రోడ్ల అధ్వానంపై అసంతృప్తి
- గురుకుల పాఠశాలలో వంటకాలపై ఆగ్రహం
- సుందరీకరణ పట్టణంగా తయారు చేస్తామని హామీ

5 లో



ముస్లిం బస్తీలో మురుగుకాల్వను పరిశీలిస్తున్న ఎంపీ కేపీఆర్

- గొల్లకుంట తండాలో తలెత్తిన నీటి ఎద్దడి
- బోర్ల నుంచి మురుగు నీరు వస్తుండడంతో ఇబ్బందులు
- వ్యవసాయబోర్ల వద్దకు పరుగులు తీస్తున్న తండా వాసులు
- వర్షాకాలంలోనే తప్పని వెతలు

20



తాగునీటి బిందెలతో పొలాల గట్టుపై నుంచి వస్తున్న తండావాసులు

తీరని కన్నీటి గోస!

ఇంటర్వ్యూ...



ఫిట్‌నెస్ లేని వాహనాలపై చర్యలు

- **జిల్లాలో మూడు యూనిట్ ఆఫీసులు ఏర్పాటు**
- **రామేశ్వర్‌రెడ్డి, సిద్దిపేట డీటీవో**

సిద్ధిపేట క్రైం : ఫిట్‌నెస్ లేని వాహనాలపై చర్యలు తీసుకుంటామని సిద్దిపేట డీటీవో రామేశ్వర్‌రెడ్డి తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, హుస్నాబాద్, చేర్యాలలో యూనిట్ ఆఫీసులను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పలు విషయాలపై ఆయన ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు.

జిల్లాలో ఎన్ని ఫిట్‌నెస్ వాహనాలు ఉన్నాయి ?

జిల్లాలో అన్ని కేటగిరిల వాహనాలు కలిపి మొత్తం 104308 వాహనాలకు ఫిట్‌నెస్ పూర్తి చేశాం.

ఫిట్‌నెస్ లేని వాహనాల విషయంలో మీరు తీసుకునే చర్యలు ఏమిటి ?

ఫిట్‌నెస్ లేని వాహనాలు రోడ్డుపై తిరిగితే పట్టుకొని సీజ్ చేస్తాం. వాహనాన్ని బట్టి రూ. 2 వేల నుంచి రూ. 5 వేల దాకా జరిమానా విధిస్తాం.

వాహనదారులకు మీరిచ్చే సూచనలేమిటి ?

వాహనదారులు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. వాహనం రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ పేపర్‌లను కలిగి ఉండాలి. మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదు.

వాహనాల షోరూంలకు మీరిచ్చే అనుమతులు ఏమిటి ?

వాహనాల షోరూం ఏర్పాటుకు అనుమతిని మేమే ఇస్తాం. అలాగే వారు వాహనం టీఆర్ నంబర్‌ను క్రియేట్ చేసుకోవడానికి అనుమతిని ఇస్తాం.

సేద్యం



కొత్తిమీర కోస్తున్న కూస లలిత, రాజు

లాభాలు బాగు

మార్కెట్లో దేనికి డిమాండ్ ఉన్నదో దాన్ని ఉత్పత్తి చేస్తే ఆదాయం పొందొచ్చు. ఈ సూత్రం వ్యాపారులకే కాదు.. రైతులకూ వర్తిస్తుంది. రసాయన మందులు వినియోగించి సాగు చేసిన వాటికంటే.. సేంద్రియ విధానంలో పండించిన వాటికి ఇప్పుడు మంచి డిమాండ్ ఉంది. దీన్ని గుర్తించిన కొందరు కర్షకులు సేంద్రియ బాట పడుతున్నారు. రసాయన సేద్యం నుంచి ఆ దిశగా వెళ్లే క్రమంలో కొన్ని ఇబ్బందులు ఎదురైనా ఓర్పు, నేర్పుతో వాటిని అధిగమించి మంచి లాభాలు అందుకుంటున్నారు. అంతే కాదు వినియోగదారులకు మంచి ఆకుకూరలు, కూరగాయలు అందజేస్తూ పేరు తెచ్చుకుంటున్నారు. ఇలాంటి సాగు పద్ధతుల ద్వారానే లాభాలు ఆర్జిస్తున్న రైతు దంపతులపై కథనం.

- **కూరగాయలు, ఆకుకూరలు పండిస్తూ మంచి ఆదాయం పొందుతున్న దంపతులు**
- **రసాయన మందులు వినియోగించకుండా సాగు**
- **ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూపు**

మద్దూరు: ప్రస్తుతం చాలామంది విష కలుషితాలు లేని స్వచ్ఛమైన ఆహారోత్పత్తులనే వినియోగిస్తున్నారు. దీంతో రసాయన ఎరువులు, పురుగు మందులు వాడని ఆకు కూరలు, కూరగాయలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఏర్పడింది. రసాయన వినియోగించి పండించిన కూరగాయలు ఆరోగ్యాన్ని కొద్దిగైనా పాడు చేస్తాయి. అలాగే వీటిని పండించే రైతులు కూడా చాలా ఆర్థికభారం భరించాల్సి వస్తోంది. రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులకు భారీగా ఖర్చు చేయాల్సి వస్తోంది. దీంతో దిగుబడులపై లాభాలు అంతగా రావడం లేదు. ఈ నేపథ్యంలో కొందరు రైతులు సేంద్రియ సాగుపై దృష్టి సారించి అందులో అధిక రాబడి సాధిస్తున్నారు. ఇదే బాటలో పయనిస్తూ మంచి ఆదాయాన్ని అర్జిస్తున్నారు మండలంలోని మర్మాముల గ్రామానికి చెందిన దంపతులు కూస లలిత, రాజు.

వీరికి 3. 30 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అలాగే మరో రెండెకరాలను కౌలుకు తీసుకున్నారు. రెండెకరాల్లో వరి, ఎకరన్నరలో తోటకూర, కలెగూర, పాలకూర, గోంగూర, చుక్కకూర, గంగవాయిలికూరలతో పాటు గోరుచిక్కుడు, కొత్తిమీర, మెంతికూర సాగు చేస్తున్నారు. కౌలుకు తీసుకున్న రెండెకరాల్లో పత్తి వేశారు. ఇక కూరగాయల దిగుబడులను చుట్టు పక్కల గ్రామాల్లో సాగే సంతల్లో విక్రయిస్తున్నారు. వీరే సొంతంగా కూరగాయలను అమ్ముకోవడం వల్ల మంచి లాభాలు పొందుతున్నారు. వారంలో చిన్న సంతల్లో రూ. 2 వేలు, పెద్ద సంతలో రూ. 2 వేల దాకా ఆదాయం వీరికి లభిస్తోంది. ఆ డబ్బును ఇతర పంటల సాగుకు వినియోగిస్తున్నారు. ఇక సాగు మొత్తం సేంద్రియ విధానంలో చేపట్టడం వల్ల పెద్దగా ఖర్చులు కూడా లేవు. మంచి రాబడులు వస్తున్నాయి.



ఎనిమిదేళ్లుగా పండిస్తున్నా

ఎనిమిదేళ్లుగా సేంద్రియ విధానంతో ఆకుకూరలు, కూరగాయలు పండిస్తున్నా. ఒక్కోసారి వర్షాలతో ఆకుకూరలు దెబ్బతింటుండటంతో నష్టపోవాల్సి వస్తుంది. మా పొలంలోని బావిలో సరిపడ నీరు ఉండటంతో సాగునీటికి ఇబ్బందులు ఎదురుకాలేదు. సంతల్లో మారు వ్యాపారం నిర్వహించే వారికి కూరగాయలు ఇవ్వకుండా సొంతంగా విక్రయిస్తుండటంతో తెలిసిన వారే ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. మంచి ఆదాయం వస్తుంది. ప్రభుత్వం చిన్నసన్నకారు రైతులకు పలు పథకాలు అందిస్తున్నట్లు చెబుతున్నా మాలాంటి రైతులకు మాత్రం అందడంలేదు.

- కూస రాజు, రైతు, మర్మాముల

ప్రభుత్వ పథకాలు రైతుల దరిచేరేలా చూడాలి

ప్రభుత్వ పథకాలు చిన్నసన్నకారు రైతుల దరిచేరేలా చూడాలి. ఉపాధిహామీ పథకంలో కల్లాల ఏర్పాటుతో పాటు కూరగాయల సాగులో పందిరిసాగుకు సబ్సిడీ అందివ్వాలి. కూరగాయల విత్తనాలు ప్రభుత్వమే వ్యవసాయశాఖ ద్వారా అందించాలి. డ్రిప్ సౌకర్యం కల్పించాలి. రైతులు పండించిన ఆకుకూరలు, కూరగాయలు దగ్గర్లోనే విక్రయించుకునేలా అందుబాటులో మార్కెట్ సౌకర్యం కల్పించాలి.

- కూస లలిత, రైతు, మర్మాముల



ఉద్యోగులకు వెంటనే బదిలీలు చేపట్టాలి

ఉద్యోగపర్వం



- **మల్లేశం, టీఎన్జీవోస్ దుబ్బాక తాలూకా అధ్యక్షుడు**

తెలంగాణలోని కొత్త జిల్లాల్లో వర్క్ టూ రూల్ కింద పని చేస్తున్న ఉద్యోగులకు వెంటనే బదిలీలు చేపట్టాలి. ప్రస్తుతం వారికి కేటాయించిన స్థానాలల్లో పనులు సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నారు. ఉద్యోగ విభజన లేకపోవడం మూలంగా ఉద్యోగ బదీలులు కూడా చేపట్టలేని పరిస్థితి నెలకొంది. అన్ని ప్రభుత్వ కార్యాలయాలల్లో ఖాళీలు ఏర్పడడంతో ఉద్యోగులకు పని ఒత్తిడి పెరిగింది. సంక్షేమ కార్యక్రమాలు కూడా పూర్తి స్థాయిగా అమలు కాని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం వెంటనే స్పందించి పరస్పర బదిలీలకు అవకాశం కల్పించాలి. నూతన జిల్లాలో వర్క్‌టూ రూల్ కింద నియమితులైన ఉద్యోగులను వారి కోరిక మేరకు బదిలీ చేయాలి. ఇది ప్రభుత్వానికి ఆర్థిక భారం లేని సమస్య. కాబట్టి వెంటనే పరిష్కరించాలి. వసతి గృహాల్లో నాల్గో తరగతి ఉద్యోగుల స్థానాలు ఖాళీలు లేకుండా చూడాలి. ఉద్యోగుల నియామక, పదోన్నతుల్లో జోనల్ వ్యవస్థను రద్దు చేయాలి. ఉద్యోగుల పదోన్నతులను నెలనెలా సీనియార్టీని బట్టి చేపట్టాలి.

- దుబ్బాక

శివాలయాల్లో ప్రదక్షిణ ఇలా చేయాలి !

భక్తి

- **చప్పి విశ్వప్రసాద్‌శర్మ, పురోహితుడు, దుబ్బాక**

అన్ని ఆలయాల్లో మాదిరిగా శివాలయాలల్లో ప్రదక్షిణ చేయరాదు. చాలామంది శివాలయాల చుట్టూ అన్ని దేవాలయాల్లోలాగే ప్రదక్షిణ చేస్తారు. దీనివల్ల ప్రదక్షిణ ఫలం లభించదు. శివాలయాల్లో ప్రదక్షిణ భిన్నంగా ఉంటుంది. ధ్వజస్తంభం ముందు నుంచి ప్రారంభించి, సోమసూత్రం వరకు వెళ్లి మళ్లీ అక్కడి నుంచి వెనుదిరిగి ధ్వజస్తంభం గుండా మళ్లీ సోమసూత్రం వరకు వచ్చి ప్రదక్షిణ చేయాలి. ధ్వజస్తంభం వరకు వచ్చినట్లయితే ఒక ప్రదక్షిణ పూర్తవుతుంది. సోమసూత్రం శివుడిని అభిషేకించిన నీటితో వెళ్లే ద్వారం. దీనిని దాటడం మహాపాపం. గుడి చుట్టూ తిరగడం భక్తులకు అనవాయితీగా మారింది. ఈ పద్ధతిని శివాలయాల్లో పాటించరాదు. భక్తులు తెలియక మహాఅపచారానికి పాల్పడుతున్నారు. అయితే తెలియక చేసిన దానికి తప్పులేదు. ప్రదక్షిణ ఫలం మాత్రం భక్తులకు లభించదు. శివాలయాల చుట్టూ ప్రదక్షిణ మూడు లేదా ఐదుసార్లు చేయవచ్చు. ప్రదక్షిణ చేస్తున్నంతసేపు శివనామస్మరణం తప్పక చేయాలి. అంతేగాక శివనామపంచాక్షరి మంత్రమైన ఓం నమః శివాయాః స్మరించాలి. ప్రదక్షిణ చేస్తున్న భక్తులు సోమసూత్రం వద్దనే చేతులతో తాకి నమస్కరించాలి. ఈ విధానం పాటించిన భక్తులు శివానుగ్రహానికి పాత్రులవుతారు. శివుడిని అభిషేకించిన నీరు శిరస్సుపై చల్లుకుంటే పాపాలు ఎలా దూరమవుతాయో, అలాంటి ఫలం సోమసూత్ర స్పర్శవల్ల లభిస్తుందని శివపురాణం చెబుతోంది.



- దుబ్బాక

కొడుకును దుబాయికి సాగనంపి
తిరిగి వస్తూ మృత్యులోకాలకు



పోచమ్మ మృతదేహం

చేగుంట: దుబాయ్‌కి వెళ్తున్న పెద్దకొడుకు శ్రీనివాస్‌ను శంషాబాద్ ఎయిర్‌పోర్టులో సాగనంపి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా కారు బోల్తాపడి తల్లి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన రామాంతపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. చేగుంట ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా గుంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దొండర పోచమ్మ(60) తన కుమారుడు శ్రీనివాస్‌ను దుబాయ్ విమానం ఎక్కించేందుకు కోడలు, మనవడు, మనుమరాలుతో కలిసి కారులో వెళ్లి విమానం ఎక్కించిన తర్వాత తిరిగి వస్తుండగా రామాంతపూర్ గ్రామ శివారులో కారు బోల్తాపడింది. ఈ ఘటనలో పోచమ్మ అక్కడికక్కడే మృతిచెందగా కారులో ప్రయాణిస్తున్న కోడలు మల్లవ్వ, మనవడు సుమన్, మనువరాలు సుప్రియ, రాజయ్యకు గాయాలయ్యాయి. కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

తల్లి చెంతకు చేరిన చిన్నారి



విక్రయించిన చిన్నారిని తల్లికి అప్పగిస్తున్న దృశ్యం

చేగుంట: గిరిజన శిశువును అమ్మిన విషయంలో పోలీసులు, శిశుసంక్షేమశాఖ అధికారులు విక్రయించిన శిశువును తిరిగి తల్లికి అప్పగించారు. మండల పరిధిలోని చెట్లతిమ్మాయిపల్లి పులిగుట్ట తండాకుచెందిన పద్మ మూడో ఆడపిల్ల పుట్టగా భర్త బన్సి తూప్రాన్‌లో రెండు నెలల క్రితం రూ.15 వేలకు అమ్మాడు. తన శిశువును భర్త బన్సి అమ్మివేసిన విషయమై తల్లి పద్మ శిశుసంక్షేమాధికారికి ఫిర్యాదు చేయగా సోమవారం గ్రామంలో విచారించిన అధికారులు మంగళవారం ఉదయం విక్రయించబడిన శిశువును పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు. తూప్రాన్ మండలం రామాయిపల్లికి చెందిన కృష్ణ లతకు రూ.15 వేలకు బన్సి అమ్మినట్లు వారు తెలిపారు. శిశువును విక్రయించిన బన్సి, పద్మ దంపతులకు, కొన్న లత, కృష్ణ దంపతులకు పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ సత్యనారాయణ, శిశు సంక్షేమాధికారి లక్ష్మీనర్సమ్మతో కలిసి కౌన్సెలింగ్ నిర్వహించారు. వారం రోజుల పాటు శిశుసంరక్షణను చూడాలని, శిశుసంరక్షణ చేయడానికి ఆర్థిక వనరులు సరిపోకపోతే శిశువును బాలసదనంకు తరలిస్తామన్నారు. గిరిజనులు ఆడపిల్లలను అమ్ముకోవద్దని, బాగా చదివించాలని సూచించారు.

ప్రేమ విఫలమవుతుందేమోననే బెంగతో
యువతి ఆత్మహత్య



రేణుక మృతదేహం

నిజాంపేట: ప్రేమ విఫలం అవుతుందేమోనని బెంగతో యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేట మండలంలోని బచ్చరాజ్ పల్లిలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సుక్కట్ల రేణుక(19) గత సంవత్సరం నుంచి అదే గ్రామానికి చెందిన యువకుడితో ప్రేమలో ఉంది. వారి ఇద్దరి కులాలు వేరుకావడంతో ఇంట్లో పెద్దలు ఒప్పుకోరని, ప్రేమ విఫలం అవుతుందన్న భయంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఘటన స్థలానికి చేరుకున్న ఎస్‌ఐ ఆంజనేయులు కేసు నమోదు చేసుకొని, పోస్టుమార్టం నిమిత్తం రామాయం పేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

హోంగార్డులపై దాడి చేసిన
8 మందిపై కేసు నమోదు

శివ్వంపేట: నిబంధనలకు విరుద్ధంగా పశువులను తరలిస్తూ హోంగార్డులపై దాడి చేసిన 8 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ గంగరాజు తెలిపారు. మంగళవారం శివ్వంపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 23న నిబంధనలకు విరుద్ధంగా 20 పశువులను నర్సాపూర్ చెక్‌పోస్టు వద్ద పోలీసులు పట్టుకొని నాచారం గోశాలకు తరలిస్తుండగా శివ్వంపేట-గూడూర్ చౌరస్తా వద్దకు రాగానే, అన్వర్, హైమ్మద్, యునూస్, అఫ్జల్, ఉమర్, అసిక్, యాదుల్, ఇలియాస్ ఇద్దరు హోంగార్డులపై దాడి చేసి డీసీఎం, ఆటోను అడ్డుకొని పశువులను దింపివేసి పారిపోయారు. ఈ విషయమై హోంగార్డులు ఉమేశ్, రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని వారిని మంగళవారం అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు. కాగా యాదుల్, అఫ్జల్ అనే నిందితులు పరారీలో ఉన్నారని తెలిపారు.

చెరువు కాదిది.. ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల

• వర్షపు నీటితో నిండిన ఆవరణ • తరగతి గదుల్లో కురిసిన వర్షపు నీరు • బిక్కుబిక్కుమంటూ గడిపిన విద్యార్థినులు

మెదక్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఆవరణ చెరువును తలపిస్తుంది. మూడు, నాలుగు రోజుల నుంచి కురిసిన వర్షానికి కళాశాల ఆవరణమంతా నీటితో నిండి పోయింది. వర్షం నీరు వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో ఆవరణలోనే నిల్వ ఉండిపోయింది. దీంతో విద్యార్థినులు తరగతి గదిలోకి వెళ్లేందుకు అవస్థలు పడ్డారు. మెదక్‌లోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల్లో చదువుతున్న విద్యార్థినులు 300లకు పైగా ఉన్నారు. ఇందులో 250 మందికిపైగా విద్యార్థినులు కళాశాల పక్కనే ఉన్న వసతి గృహంలో ఉంటూ విద్యనభ్యసిస్తున్నారు. అయితే మూడు, నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి కళాశాల వెనుక ఉన్న మల్లం చెరువులోకి నీరు వచ్చి చేరింది. మల్లం చెరువు తూం ద్వారా పక్కనే ఉన్న ఎదుల చెరువులో నీరు చేరి నిండిపోయింది. ఏదుల చెరువు పక్కనే నూతనంగా బాలికల జూనియర్ కళాశాలను నిర్మిస్తున్నారు. భవనానికి అవసరమయ్యే మెటీరియల్ వచ్చేందుకు కాంట్రాక్టర్



చెరువును తలపిస్తున్న ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఆవరణ

మట్టితో రోడ్డు వేశారు. మరో పక్క మిషన్ భగీరథ పైపులైన్ వేయడంతో ఏదుల చెరువుకు ఉన్న తూము మూసుకుపోయింది. దీంతో ఔట్ ఫ్లో లేక ఇన్‌ఫ్లో ద్వారా వచ్చిన నీరంతా కళాశాల, వసతి గృహ ఆవరణంలోకి చేరి, చెరువును తలపించింది. రాత్రి వేళల్లో వసతి గృహంలో ఉన్న విద్యార్థినులు బిక్కుబిక్కుమంటూ గడిపారు. మోకాళ్ల మేరకు నీరు రావడంతో విద్యార్థినులు కళాశాలకు వెళ్లేందుకు నానా తిప్పలు పడ్డారు. చుట్టూ చెత్తా, చెదారం నిండి దుర్వాసన వెదజల్లింది. ఈ విషయంపై ప్రిన్సిపాల్ సుశీల్ కుమార్‌ను అడగగా ఇప్పటికే సమస్యను మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగారు. సమాచారం అందుకున్న మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ అక్కడికి చేరుకొని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జేసీబీ ద్వారా మూసుకపోయిన కాల్వను సరి చేయగా నీరు కాల్వ ద్వారా బయటకు పోతుంది.

రాత్రంతా భయంతో గడిపాం

-భాగ్యశ్రీ, విద్యార్థిని



మూడు రోజుల నుంచి వసతి గృహం చుట్టూ నీటితో నిండిపోయింది. బయటకు రావాలంటే భయమేసింది. మోకాళ్ల లోతు నీటిలో క్లాస్‌లకు వెళ్లాము. పిచ్చిమొక్కలు పేరుకుపోవడంతో ఎటువైపు నుంచి పాములు వస్తాయోనని భయంతో గడిపాం.

శిథిలావస్థలో తరగతి గదులు

-మంగ, ద్వితీయ సంవత్సరం విద్యార్థిని



చిన్నపాటి వర్షం పడితే తరగతి గదుల్లోకి నీరొచ్చి చేరుతోంది. శిథిలావస్థకు చేరడంతో గదులన్నీ ఊరవడంతో పాటు ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. కళాశాల ఆవరణమంతా వర్షపు నీరు నిండడంతో మూడు రోజుల పాటు చదువుకు ఆటంకం కలిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తరగతి గదులకు మరమ్మతులు చేపట్టాలి.

'పాలిటెక్నిక్ సమస్యలను పరిష్కరించాలి'



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న టీజీవీపీ నాయకులు

మెదక్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఆవరణమంతా వర్షపు నీటితో నిండడంతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కలెక్టరేట్ ఎదుట తెలంగాణ విద్యార్థి పరిషత్ మెదక్ శాఖ ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు. డీఆర్వో రామానుజచార్యులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు వినోద్‌కుమార్, కృష్ణ, రాజు, శ్రీకాంత్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

'దేవిశ్రీకాంత్ మృతికి బాధ్యులైన వారిపై
క్రిమినల్ కేసులు పెట్టాలి'

మెదక్ మున్సిపాలిటీ: పై అధికారుల ఒత్తిడితో ఏఈ దేవిశ్రీకాంత్ మృతిచెందిన సంఘట న దురదృష్టకరమని పంచాయతీరాజ్ శాఖ ఏఈ సంజీవరావు, ఈఈ వెంకటేశ్వర్లు అన్నా రు. కొమరంభీం సబ్‌డివిజన్ పరిధిలోని ఆసిఫాబాద్ ఎఈగా పని చేస్తున్న దేవిశ్రీకాంత్ పై అధికారుల ఒత్తిడికి బలవడం బాధాకరమన్నారు. అదే డివిజన్‌లోని ఈఈ రఘువీరారెడ్డి, ఖ్యాసి నిర్మల్‌గారి వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకుంటున్నట్లు లేఖ రాసి మృతి చెందడం ఆవేదనకు గురిచేసిందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఇందుకు బాధ్యులైన పై అధికారులను కఠినంగా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మంగళవారం వారు డిమాండ్ చేశారు. అనంతరం ఇలాంటి సంఘటనలు ఖండిస్తున్నామని పంచాయతీ రాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జగదీశ్వర్, రీజనల్ సెక్రటరీ హన్మాండ్లు, మెదక్ జిల్లా అధ్యక్షులు యుగేందర్, ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్, డిప్లమా ఇంజనీర్స్ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ పాండురంగారెడ్డి, ప్రభాకర్‌లతో పాటు ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.



ఏఈ చిత్రపటం వద్ద సంతాపం తెలుపుతున్న జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్లు



విలేకరులతో మాట్లాడుతున్న రాంచరణ్ యాదవ్

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాంచరణ్ యాదవ్

పెద్దశంకరంపేట: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాంచరణ్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్, హరీశ్‌రావు తాము అధికారంలోకి వస్తే విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామన్నారు. కానీ అధికారంలోకి రాగానే మాట మార్చారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ ఎంఐఎంకు తొత్తుగా మారారని విమర్శించారు. సెప్టెంబర్ 17న బీజేపీ ఆధ్వర్యంలో బూత్ స్థాయిలో విమోచన దినోత్సవం జరుపుతామని ప్రకటించారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా, డ్రగ్ మాఫియా పెరిగి పోతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. 2019లో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. ఆయన వెంట నాయకులు భిక్షపతి, నారాయణలు ఉన్నారు. అనంతరం బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బజరంగ్‌దళ్ బాధ్యులు లక్ష్మణ్, రామకృష్ణ, దత్తు, సాయిరాం పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌కు ఓటు అడిగే అర్హత లేదు

రేగోడు: టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు అడిగే అర్హత లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాంచరణ్ అన్నారు. మంగళవారం రేగోడులో జరిగిన బీజేపీ, బీజేవైఎం కార్యవర్గ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. మిషన్ భగీరథ నీరు వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడుగుతామని చెప్పిన సీఎం మాటపై నిలబడాలని సూచించారు. అబద్ధాలతో ప్రజలను మభ్యపెడుతూ పాలన సాగిస్తున్నారని అన్నారు. సమావేశంలో నాయకులు పూర్ణచందర్, నాగార్జునరెడ్డి, నర్సింలు, రమేష్, వీరప్ప పాటిల్, లక్ష్మణ్, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

గిరిపుత్రులకు రుణాల పండుగ

- ట్రైకార్ ద్వారా జిల్లాకు రూ. 661.54 లక్షలు మంజూరు
- 385 మంది లబ్ధిదారులకు రూ. 442.20 లక్షలు
- బ్యాంక్ లోన్ రూ. 219.34లక్షలు
- సెప్టెంబర్ 15వరకు గడువు
- దరఖాస్తులు ఆన్‌లైన్‌లో

మెదక్ రూరల్: గిరిజనులకు స్వయం ఉపాధి కల్పించేందుకు గిరిజన సంక్షేమ శాఖ ట్రైకార్ ద్వారా జిల్లాకు రూ. 661. 54 లక్షలు మంజూరు చేసింది. వ్యవసాయ అనుబంధ పరిశ్రమ నిర్వాహణతో పాటు ఇతర వ్యాపారాలు చేసుకునేందుకు ఆర్థిక చేయూత పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు రాయితీ రుణాలు అందించనుంది. ఈ పథకం కింద 2017-18 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాలో లబ్ధిదారుల ఎంపికకు గిరిజన సంక్షేమ శాఖ షెడ్యూల్ విడుదల చేసింది. అర్హులైన లబ్ధిదారులకు స్వయం ఉపాధి రుణాలు అందించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిందిగా జల్లా గిరిజన శాఖాధికారులను కమిషనర్ లక్ష్మణ్ ఈ నెల మొదటి వారంలో ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో జిల్లాలోని 385 మంది గిరిజనులకు ఆర్థిక ప్రయోజనం కలగనుంది. ఇందులో రైతులు, మత్స్య కారులు, మహిళలు, నిరుద్యోగులకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు ట్రైకార్ ద్వారా రాయితీ రుణాలు మంజూరు చేయనుంది. లబ్ధిదారుల ఎంపిక కోసం సెప్టెంబర్ 15లోగా టీఎస్ ఓబీఎంఎంఎస్ వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే విధంగా షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ పథకంలో గిరిజనులకు అందే రుణాలు ఈ విధంగా ఉన్నాయి..



గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం

వివిధ రంగాలు	లబ్ధిదారులు	రాయితీ లక్షల్లో	బ్యాంకు రుణాలు	మొత్తం లక్షల్లో
వ్యవసాయం	74	104.59	61.11	165.7
స్వయం ఉపాధి	72	127.20	70.80	198.00
పాడి పరిశ్రమ	158	123.19	46.11	169.30
మత్స్యపరిశ్రమ	25	20.00	5.00	25.00
ఉద్యాన పరిశ్రమ	31	54.82	33.22	88.04
సెరి కల్చర్	25	121.40	3.10	15.50
	385	442.20	219.34	661.54

లబ్ధిదారుల ఎంపిక ఇలా...

- సెప్టెంబర్ 15లోగా వైబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. పత్రాలను మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాల్లో అందజేయాలి
- అక్టోబర్ 15న మండల పరిషత్, పురపాలక కార్యాలయాల్లో లబ్ధి దారుల ఎంపిక నిర్వహిస్తారు.
- నవంబర్ 15న ఎంపికైన వారి కి కలెక్టర్, ప్రాజెక్టు అధికారి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మంజూరు పత్రాలు అందజేస్తారు.
- నవంబర్ 30న అబ్ధిదారుల బ్యాంక్ ఖాతా వివ రాలను ఓబీఎంఎంఎస్ వెబ్ పోర్టర్‌లో పొందుప రుస్తారు.
- డిసెంబర్ 15న లబ్ధిదారులకు రాయితీని విడుదల చేస్తారు.
- 2018 జనవరి 15న అధికారులు, ఇతర శాఖల అధికారులు ఎంపికైన వారికి శిక్షణ ఇస్తారు.

రాయితీ ఇలా..

రూ. లక్షకు 80 శాతం
రూ. 1 లక్షలకు 70 శాతం
రూ. 2 నుంచి 5 లక్షలకు వరకు 60 శాతం

పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక



గిరిజనుల స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు అర్హులకు అందేలా చూస్తాం. ఇందులో పారదర్శకత పాటిస్తాం. లబ్ధిదారుల ఎంపిక కోసం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం వారికి రాయితీతో కూడిన రుణాలు ఇచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు. అంతా ఆన్‌లైన్ ప్రక్రియ లబ్ధిదారుల ఎంపిక సాగుతుంది. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరించి అర్హులైన వారినే ఎంపిక చేస్తారు.

- కోటాజీ, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి

మొక్కలను రెట్టింపు ఉత్సాహంతో కాపాడుకోవాలి

కలెక్టర్ భారతిహోళికేరి

కౌడిపల్లి: నాటిన ప్రతి మొక్కనూ రెట్టింపు ఉత్సాహంతో కాపాడుకోవాలని కలెక్టర్ భారతిహోళికేరి ప్రజలకు పిలుపునిచ్చారు. హరితహారంలో భాగంగా బుధవారం మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం కూకుట్లపల్లి అటవీ ప్రాంతంలో లక్ష మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కలెక్టర్, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రభుత్వం జిల్లాకు ఇచ్చిన లక్ష్యా న్ని పూర్తి చేస్తామన్నారు. మొక్కలు నాటడం మానవాళి మనుగడకు ఎంతో అవసరమన్నారు. వర్షాలు సంవృద్ధిగా కురియడంతో నాటిన ప్రతి మొక్కనూ కాపాడుకునేందుకు ప్రజలందరు సహకరించాలన్నారు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు వాతావరణ కాలుష్యాన్ని నిర్మూ లించేందుకే హరితహారం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణ ప్రాంతం మొత్తం హరితహారంగా మారాలన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే అడవుల శాతాన్ని పెంచాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో వారంలో ఒక్కరోజు మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల భాగస్వామ్యం ఉంటేనే హరితహారంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించగలమన్నారు. ఇదిలా ఉండగా కూకుట్లపల్లి అటవీ ప్రాంతంలో 10వేల మొక్కలు నాటారు. ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల ద్వారా అటవీ శాఖ అధికారుల సహకారంతో మండల వ్యాప్తంగా ఒక్కరోజు లక్ష మొక్కలను నాటడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మానర్సింహారెడ్డి, జడ్పీటీసీ సార యాదమ్మ రామాగౌడ్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు సతీష్, సెక్షన్ ఆఫీసర్లు గీత, శాంతంగౌడ్, సర్పంచ్ జకీరామ క్బుల్, నాయకులు వెంకయ్య, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



సీలాంపల్లిలో మొక్కను నాటుతున్న కలెక్టర్, ఎమ్మెల్యే

మొక్కల బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉండాలి

కొల్చారం: మొక్కలు పెంచే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉండాలని కలెక్టర్ భారతిహోళికేరి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అంసానిపల్లిలో జరిగిన హరితహారం కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటి నీరు పోశారు. పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు మొక్కలు నాటి హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. చెట్లు మానవ మనుగడకు దోహద పడతాయని తెలిపారు. చెట్లు ఉంటేనే గాలి, వాన మనకు లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్ సుకన్య, ఎంపీటీసీ నారాయణ, తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో వామన్ రావు, ఏపీవో కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఇది ప్రజల కార్యక్రమం

చిలప్‌చెడ్: మండలంలోని చండూర్, సీలాంపల్లి గ్రామాల్లో మంగళవారం కలెక్టర్, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 4లక్షల70వేల మొక్కలు నాటాల్సి ఉండగా, ఇప్పటి వరకు 4లక్షల మొక్కలు నాటడం అభినందనీయమన్నారు. 25ఏళ్ల క్రితం అడవులు అధిక సంఖ్యలో ఉండేవని, వర్షాలు బాగా పడి రైతులకు మేలు చేకూరేదన్నారు. కానీ నేడు వర్షాలు కురువక ఈ ప్రాంతం ఎడారిని తలపిస్తోందన్నారు. దీనికి కారణం చెట్లు లేకపోవడమేనని అన్నారు. ప్రకృతిని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇళ్ల వద్ద, చెరువు గట్లపె మొక్కలు నాటాలన్నారు. ప్రభుత్వం మొక్కల సంరక్షణ హరిత సైన్యాన్ని తయారు చేసిందని, ఇందులో 51 మంది ఉంటారని, వారికి సహాయంగా గ్రామాల్లోని యువత చేయూతనివ్వాలని కోరారు. మరుగుదొడ్ల నిర్మాణాలో జిల్లా రాష్ట్రస్థాయిలో 7వ స్థానం, జాతీయ స్థాయిలో 188వ స్థానంలో ఉందన్నారు. ప్రథమ స్థానంలోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మానర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు సున్నం సతీష్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు రామాగౌడ్, తహసీల్దార్ సాదత్, ఎంపీడీవో సత్యనారాయణ, స్పెషల్ ఆఫీసర్ రత్నకర్, ఎంపీటీసీ లలిత ధర్మారెడ్డి, పీఏసీఎస్ చైర్‌పర్సన్ శోభావిశ్వంభరస్వామి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి చిన్నినాయక్, పీఆర్ఏఈ ప్రభాకర్, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.



వినాయకుడి సేవలో కలెక్టర్, జిల్లాస్థాయి అధికారులు

గణపయ్యకు కలెక్టర్ పూజలు

మెదక్ రూరల్: కలెక్టరేట్‌లో కొలువుదీరిన గణపయ్యకు ప్రత్యేక పూజలు జరిగాయి. జిల్లా అధికారులు మట్టి గణపతిని ఏర్పాటు చేశారు. మంగళవారం అన్నదాన కార్యక్రమం చేపట్టగా కలెక్టర్ భారతి హోళికేరి పాల్గొని భోజనం వడ్డించారు. అనంతరం గణనాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. మేళతాళాలతో ఉత్సాహంగా గణనాథుని నిమజ్జనం చేశారు.

మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిగా శంకర్

మెదక్ రూరల్: జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిగా శంకర్ బాధ్యతలు స్వీకరించారు. రామాయంపేట తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన ఆయన పదోన్నతిపై వచ్చారు. ఇక్కడ పని చేసిన మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సలీం పాషా పదవి విరమణ పొందారు. మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తానని శంకర్ పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు అర్హులైన వారికి అందిస్తామన్నారు.

ఆటలతో మానసిక వికాసం

మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్



పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థినికి సైకిల్‌ను అందజేస్తున్న మల్లికార్జున్‌గౌడ్, మ్యాడం బాలకృష్ణ

మెదక్ అర్బన్: ఆటలతో మానసిక వికాసం, దేహదారుఢం పెరుగుతుందని మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ పీఈటీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే, 3కే రన్‌లను ఆయన ప్రారంభించారు. అనంతరం ధ్యాన్‌చంద్ చౌరస్తా వద్ద బహుమతుల ప్రదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఆటలను దినచర్యగా అలవాటు చేసుకోవాలన్నారు. క్రమశిక్షణతో పాటు స్నేహభావం పెంపొందుతుందన్నారు. మ్యాడం బాలకృష్ణ మాట్లాడుతూ.. నేటి విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారన్నారు. పరుగు పందెంలో బాలుర, బాలికల విభాగంలో ప్రథమ స్థానం సాధించిన ఇద్దరికి ద్వారకా ఛారిటబుల్ సొసైటీ సహకారంతో సైకిళ్లను అందజేశారు.

3వ తేదీలోగా పందులను తరలించండి

పెంపకందారులతో మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్

మెదక్ మున్సిపాలిటీ: మున్సిపల్ పరిధిలోని 27 వార్డుల్లో పందులు ఎక్కడా కనిపించకూడదని చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ శానిటేషన్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో పందుల పెంపకందారులతో సమావేశమయ్యారు. మున్సిపల్ పరిధిలో వార్డుల్లో పందులు తిరుగుతూ ప్రజల జీవనాన్ని అస్థవ్యస్థం చేస్తున్నాయన్నారు. వీటి ద్వారా ప్రజలకు రోగాలు వచ్చే ప్రమాదం ఉందని వారికి వివరించారు. పందులను పెంచుకోవాలంటే పట్టణానికి దూరంగా తీసుకెళ్లాలని ఆదేశించారు.

పల్లెలకు పట్టణ కాంతులు

- స్మార్ట్ విలేజ్‌ల అభివృద్ధిని చేపట్టిన కేంద్రం
- శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జాతీయ రూర్బన్ మిషన్‌కు పాపన్నపేట మండలం ఎంపిక
- రూ.32 కోట్లతో మౌలిక వసతుల కల్పన ఉపాధి అవకాశాలపై శిక్షణ
- నేటి నుంచి ఇంటింటి సర్వే

ఆంధ్రజ్యోతి, మెదక్: పల్లెలు దేశానికి పట్టుగొమ్మలన్నారు.. కానీ రానురాను పరిస్థితి తలకిందులవుతోంది. పల్లెల నుంచి పట్టణాలు, నగరాలకు క్రమంగా వలసలు అంతకంతకూ పెరుగుతున్నాయి. స్థానికంగా మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు లేకపోవడమే ప్రధాన కారణం. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు స్మార్ట్ సిటీల తరహాలో కేంద్రం స్మార్ట్ విలేజ్‌ల అభివృద్ధి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జాతీయ రూర్బన్ మిషన్‌ను చేపట్టింది. మూడో విడత కింద జిల్లాలోని పాపన్నపేట మండలం ఎంపికైంది. స్థానిక వనరులను సద్వినియోగం చేసుకొని గ్రామ సమూహాల అభివృద్ధి (క్లస్టర్) చేయడం, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ పథకం ముఖ్యోద్దేశం. రానున్న రోజుల్లో దశలవారీగా సుమారు రూ.32 కోట్లను వెచ్చించనున్నారు.

గ్రామాల మౌలిక స్వరూపం దెబ్బతినకుండా పట్టణస్థాయి వసతులు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 2016లో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జాతీయ రూర్బన్ మిషన్‌ను ప్రారంభించింది. మూడేళ్లలో దేశవ్యాప్తంగా 300 గ్రామ సమూహాల (క్లస్టర్) సమ్మిళిత అభివృద్ధి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. క్లస్టర్ పరిధిలో 25 వేల నుంచి 50 వేల వరకు జనాభా ఉంటుంది. భౌగోళిక స్వరూపం, ఆర్థిక స్థితిగతులు, రహదారుల సౌకర్యం ఆధారంగా క్లస్టర్‌ను ఎంపిక చేస్తారు. జాతీయ రహదారులు, పారిశ్రామిక ప్రాంతాలు కాకుండా పల్లె వాతావరణం ఉన్న ప్రాంతాలనే ఈ పథకం పరిధిలోకి తీసుకొస్తారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా రెండు విడతలుగా క్లస్టర్ల ఎంపిక పూర్తయి, లక్ష్యం దిశలో పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. రెండో విడతలో పొరుగున ఉన్న సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ మండలాన్ని తీసుకున్నారు. మూడో విడత కింద మెదక్ జిల్లాలోని పాపన్నపేట మండలాన్ని ఎంపిక చేశారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీలు ఈ క్లస్టర్‌లో ఉంటాయి. ముందుగా ఇంటింటా సర్వే నిర్వహిస్తారు. నేటి నుంచి మండలంలోని గ్రామాల్లో అధికారులు సర్వే చేయనున్నారు. సర్వేలో భాగంగా 22 అంశాలపై వివరాలు సేకరించనున్నారు. కుటుంబ యజమాని, సభ్యులు, ఆధార్, విద్యార్హత, వృత్తి, ఎల్‌పీజీ, విద్యుత్, గ్యాస్ కనెక్షన్, నివాసం, వ్యవసాయభూమి, నీటి వనరులు, రేషన్ కార్డు, నల్లా కనెక్షన్, ఇంకుడు గుంత, మరుగుదొడ్డి, పశుసంపద, కంప్యూటర్ పరిజ్ఞానం, ఇంటర్‌నెట్ కనెక్షన్ తదితర అంశాలపై సమగ్రంగా వివరాలు సేకరిస్తారు. ఈ నెల 12లోగా సర్వే పూర్తి చేసి, శాఖలవారీగా పెండింగ్‌లోఉన్న పనులు, కావాల్సిన నిధులు, ప్రణాళికలు రూపొందిస్తారు. నిధులు విడుదల కాగానే పనులను ప్రారంభిస్తారు. రూర్బన్ మిషన్ అమలుకు జిల్లా స్థాయిలో కలెక్టర్ చైర్ పర్సన్‌గా, కన్వీ నర్‌గా డీఆర్డీవో పీడీ, పలు శాఖల అధికారులు, క్లస్టర్ పరిధిలోని గ్రామాల సర్పంచ్‌లు సభ్యులుగా ఉంటారు.

14 అంశాలకు ప్రాధాన్యం

ఈ పథకంలో 14 అంశాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తారు. పట్టణాల్లో కల్పించే మౌలిక వసతులకు దీటుగా గ్రామాల్లోనూ పనులు చేపడతారు. వృత్తి నైపుణ్య అభివృద్ధి, ఆర్థిక పరిపుష్టికి బాటలు వేయడం, వ్యవసాయాభివృద్ధి, అగ్రో ప్రాసెసింగ్, వ్యవసాయ సేవల విస్తరణ, ధాన్యం నిల్వకోసం గోదాముల నిర్మాణం, వ్యవసాయ అనుబంధ శాఖలయిన పశు, డెయిరీ, ఉద్యాన, మత్స్య పరిశ్రమ అభివృద్ధి, వైద్య సేవలు, సకల వైద్య పరికరాలు గల ఆరోగ్య సంచార వాహనం, విద్యాసౌకర్యాలు పెంపొందించడం, సంపూర్ణ పారిశుధ్యం, 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణం, రక్షిత మంచినీటి సౌకర్యం, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, గ్రామాల అంతర్గత రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, వీధి దీపాలు, గ్రామం- గ్రామం మధ్య రోడ్డు నిర్మాణం, ప్రజారావాణా వ్యవస్థను మెరుగుపర్చడం, ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్, డిజిటల్ అక్షరాస్యత, పౌరసేవా కేంద్రాల ఏర్పాటు సేవలు అందుబాటులోకి తేవడం వంటి 14 అంశాలను ఈ పథకంలో చేర్చారు.



పాపన్నపేటలోని ఓ వీధి

గ్రామ పంచాయతీలు	23
గ్రామాలు	48
రెవెన్యూ గ్రామాలు	26
జనాభా	60,731
పురుషులు	29,697
స్త్రీలు	31,034
అక్షరాస్యత	51శాతం

సమగ్రాభివృద్ధికి అవకాశం

- సీతారామారావు, డీఆర్డీవో

పాపన్నపేట మండలంలోని గ్రామాల అభివృద్ధికి రూ.32 కోట్లు ఖర్చు చేయనున్నారు. రూర్బన్ కాంపోనెంట్స్ అమలుకు కేంద్రం సీజీఎఫ్ కింద 30 శాతం నిధుల్ని సమకూరుస్తుంది. పట్టణాల తరహాలో మౌలిక వసతులకోసం పథకాన్ని రూపొందించింది.

సీఎం ఇలాకాలో ఈ గలీజేంది?

- ఏం తేడాలొచ్చినా పదవులుండవు జాగ్రత్త
- ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి హెచ్చరిక
- తూప్రాన్‌లో 4 గంటల సుడిగాలి పర్యటన
- డ్రైనేజీ, ఇంటర్నల్ రోడ్ల అధ్వానంపై అసంతృప్తి
- గురుకుల పాఠశాలలో మధ్యాహ్న వంటకాలపై ఆగ్రహం
- సుందరీకరణ పట్టణంగా తయారు చేస్తామని హామీ

తూప్రాన్‌రూరల్: ముఖ్యమంత్రి నియోజకర్గంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతుండగా పెద్ద పంచాయతీగా ఉన్న తూప్రాన్ పట్టణం మాత్రం వెనుకబడి ఉందని ఇటీవల బహిరంగంగా తీవ్ర అసంతృప్తి వెలిబుచ్చిన మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పట్టణంలో నెలకొన్న సమస్యలను స్వయంగా పరిశీలించేందుకు ప్రత్యేకంగా సమయాన్ని కేటాయించుకున్నారు. మంగళవారం పొద్దున్నే ఆయన తూప్రాన్‌లో అధికారులు, స్థానిక సర్పంచి, వార్డు సభ్యులతో కలిసి పలు గల్లీల్లో పర్యటించారు. కాలినడకన 4 గంటలపాటు సుడిగాలి పర్యటన చేసి పలు సమస్యలను కళ్లారా చూశారు. చెత్తా చెదారం నిండిపోయి అధ్వానంగా ఉన్న మురుగుకాల్వలు, ఎక్కడ పడితే అక్కడ పేరుకుపోయి ఉన్న చెత్తకుప్పలు, గుంతలమయంగా ఉన్న అంతర్గత రోడ్లను చూసి తీవ్ర అసంతృప్తిని వెలిబుచ్చారు. ఇంత గలీజుగా గల్లీలున్నాయి, పంచాయతీవారు ఏం చేస్తున్నట్లని అసహనం చెందారు. మొదట ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ నుంచి ఎంపీ పర్యటన మొదలయింది. మహంకాళీ ఆలయం సమీపంలోని ఆర్యవైశ్య భవనం స్థలం వద్దకు వెళ్లారు. అక్కడ సంఘం తమకు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా పరిశీలిస్తామని చెప్పారు. అక్కడి నుంచి కాయితు బ్రాహ్మణ బస్తీలోకి వెళ్లి ఇరుకుగా ఉన్న గల్లీ రోడ్డును చూసి మెయిన్‌రోడ్డు నుంచి గల్లీ రోడ్డును వెడల్పు చేయాలని అధికారులను ఆదేశించారు. పద్మశాలీ బస్తీ వాసులు తమకు రోడ్డు వసతి కల్పించాలని కోరగా సుభాస్ విగ్రహం పక్క నుంచి రోడ్డు తీయాలని అధికారులకు సూచించారు. పావనీ హోటల్ గల్లీ మూల మలుపువద్ద ఆగి డ్రైనేజీ మెయిన్‌రోడ్డుపై పారుతుండటాన్ని చూసి అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. కుమ్మరి వాడ, గ్రామ జెండా మీదుగా బెస్తవాడ, పుట్టకోట, మ్యాడక చెరువు వరకు వెళ్లారు. దళిత మహిళలు గల్లీ రోడ్లను ఎంపీకి చూపించారు. సర్పంచి శివమ్మను మా బస్తీలో ఇవ్వాల కన్పించావు. కాల్వలు గిట్లనే ఉంటయా, ఏం చేస్తున్నవ్ అని నిలదీశారు. బెస్తవాడలో తిరిగి సీసీరోడ్లు, మురికి కాల్వలు నిర్మించాలని అధికారులకు సూచించారు. సీఎం ఇలాఖా ఇది. తేడాలొస్తే నాతో పాటు మీరెవరూ ఉండరు జాగ్రత్త అని ఎంపీ వంటకాల నిర్వాహకులు, వార్డెన్లు, అధికారులను మందలించారు. వెంట రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నర్సారెడ్డి, తెలంగాణ ఫుడ్స్ సొసైటీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూంరెడ్డి, గడా ప్రత్యేకాధికారి హన్మంతరావు, తదితరులు పాల్గొన్నారు.



ఇస్తాంపూర్ శివారులో డంపింగ్ యార్డుకు స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

గజ్వేల్ సుందరీకరణపై సీఎం ప్రత్యేక దృష్టి : ఎంపీ కేపీఆర్

తూప్రాన్: గజ్వేల్ నియోజకవర్గంలోని మండలాల అభివృద్ధికి సీఎం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు ఎంపీ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గాన్ని ఒక మోడల్‌గా చేయాలని సంకల్పం పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తూప్రాన్ పట్టణంలో చాలా రోజుల నుంచి పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. తూప్రాన్‌తోపాటు, రెండు మధిర గ్రామాలలో పర్యటించినట్లు చెప్పారు. సమస్యలు పరిష్కరించేందుకు క్షేత్ర స్థాయిలో పర్యటించినట్లు ఎంపీ తెలిపారు. ఇరుకైన గల్లీలు, మురుగుకాలువలతో పట్టణంలో ఎక్కడి చెత్త అక్కడే కనిపిస్తుందన్నారు. పొడి, తడి చెత్తల కోసం డంపింగ్ యార్డు కోసం ఇస్లాంపూర్ శివారులోని స్థల పరిశీలన చేసినట్లు చెప్పారు. ఆ స్థలాన్ని ఆర్డీవో త్వరలోనే పంచాయతీకి అప్పగించడం జరిగిందన్నారు. తూప్రాన్‌లో వైకుంఠధామం నిర్మాణం కోసం స్థలం చూసినట్లు ఎంపీ పేర్కొన్నారు. అన్ని హంగులతో ఏర్పాటుకి జీవో తీయనున్నట్లు తెలిపారు.



తాతపాపన్‌పల్లిలో వరదలకు కొట్టుకుపోయిన రోడ్డును పరిశీలిస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

'ఆంధ్రజ్యోతి' కథనాలు ఆసక్తిగా చదివి..

- మొబైల్‌లో ఫొటోలు తీసుకున్న ఎంపీ



పత్రికను చదువుతున్న ప్రభాకర్‌రెడ్డి

తూప్రాన్: తూప్రాన్ పట్టణ పర్యటనకు వచ్చిన ఎంపీ కేపీఆర్ మంగళవారం 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనాలను ఆసక్తిగా చదివారు. మొబైల్‌లో ఫొటోలు తీసుకున్నారు. పత్రిక మంగళవారం 'బ్రాహ్మణపల్లి రైల్వే స్టేషన్ బాగుపడేనా?', 'కంకర క్రషర్లపై చర్యలు తీసుకోవాలి' కథనాలు ప్రచురితమైన విషయం తెలిసిందే. ఆర్య వైశ్య సంఘం వినాయకుడి వద్దకు వచ్చారు. బ్రాహ్మణపల్లి స్టేషన్ మీదుగా ఎన్ని రైళ్లు వెళ్తున్నాయని, ఏఏ రైళ్లు ఆగాలని అడిగారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగితే తూప్రా న్‌కి అనుకూలంగా ఉంటుందని, ఫ్లాట్‌ఫారం ఎత్తు పెంచాలని సూచించారు. కంకర మిషన్లపై చర్య తీసుకోవాలనే ఫిర్యాదు కథనాన్ని ఆయన క్షుణ్ణంగా చదివి రెండు కథనాలను మొబైల్‌లో ఫొటో తీసుకున్నారు.

ఎంపీ కారుకు ప్రమాదం

- మురుగు కాలువలో ఇరుక్కుపోయిన కారు
- తాతపాపన్‌పల్లిలో ఘటన

ఎంపీ ప్రయాణిస్తున్న ఇన్నోవా చిన్న ప్రమాదానికి గురైంది. మంగళవారం తాతపాపన్‌పల్లి ఊరు చివర గత యేడాది వరదలకు కొట్టుకుపోయిన రోడ్డును పరిశీలించి తిరుగు ప్రయాణమయ్యారు. అంగన్‌వాడీ స్కూల్ మూల మలుపు వద్ద వాహనం మురుగు కాలువలో ఇరుక్కుపోయింది. వెంటనే ఎంపీ కిందకు దిగిపోయారు. వాహనం ఎడమ వైపు టైరు కోతకు గురైంది. వాహనం అక్కడే వదిలి ఎలక్షన్‌రెడ్డి వాహనంలో పర్యటన సాగించారు.

సినిమాలు

నర్సాపూర్
సాయి — జయ జానకీనాయక
శ్రీనివాస — లై

రామాయంపేట
సంతోష్ — వివిపీ 2
సాయిరామ్ — లై

పెద్దశంకరంపేట
లక్ష్మి — జయ జానకీనాయక

మెదక్
సినీమ్యాక్స్ — జయ జానకీనాయక
గంగినేని — అర్జున్‌రెడ్డి
సాగర్ — వివిపీ 2



మొక్కను నాటుతున్న ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ

'లక్ష మొక్కలను నాటడమే లక్ష్యం'

చిన్నశంకరంపేట: ఒకేరోజు లక్ష మొక్కలను నాటడమే లక్ష్యమని ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం ఎస్‌కొండాపూర్ గ్రామం పరిధిలో హరితహారంలో భాగంగా అధికారులు మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం మండల వ్యాప్తంగా లక్షమొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి హాజరుకానున్నట్లు తెలిపారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం సైతం వచ్చేనెల 15లోపు వందశాతం పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సహదేవ్, ఎంపీడీవో బాల,ఈవోపీఆర్డీ కోటిలింగంతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మదర్‌థెరిస్సా సేవలు మరవలేనివి

● లయన్స్ క్లబ్ రాయల్స్ అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్



పిల్లలకు ప్లేట్లు, పండ్లు పంపిణీ చేస్తున్న లయన్స్ బృందం

మెదక్ అర్బన్: మదర్‌థెరిస్సా సేవలు మరువలేనివని లయన్స్ క్లబ్ ఆఫ్ మెదక్‌రాయల్స్ అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ పేర్కొన్నారు. మదర్‌థెరిస్సా జన్మదినం సందర్భంగా స్థానిక దాయరలోని సేఫ్ అనాథ ఆశ్రమంలోని పిల్లలకు స్టీల్‌ప్లేట్లు, గ్లాసులు, బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్‌మెంబర్‌షిప్ కో చైర్మన్ కరాటే నగేష్, బాధ్యులు రామస్వామి, రమేశ్, ఆశ్రమ నిర్వాహకులు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

మండల నాయీబ్రాహ్మణ అధ్యక్షుడిగా సిద్ధిరాములు



సిద్ధిరాములు

టేక్మాల్: టేక్మాల్ మండల నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా టేక్మాల్‌కు చెందిన సిద్ధిరాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా యాదగిరి కాడ్లూర్, కోశాధికారిగా మోహన్ శేరిపల్లి, ఉపాధ్యక్షులుగా యాదయ్య ధన్నారం, సహాయ కార్యదర్శిగా భూమయ్య కుసంగి, ముఖ్య సలహాదారులుగా ఎల్లయ్య, మాణిక్యం, బద్రి, కార్యవర్గ సభ్యులుగా రమేశ్, కిష్టయ్య, వెంకటేశ్, వేణుగోపాల్, టేక్మాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా శివమల్లయ్యలు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

'పాత విధానాన్ని పునరుద్ధరించాలి'



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన ఉద్యోగులు

రేగోడు : కంట్రిబ్యూటరీ పెక్షన్ పథకాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సభ్యులు చంద్రశేఖర్, అజయ్, వీరప్ప, అశోక్, సాయిలు, విఠల్‌నాయక్, అంజిబాబుఅన్నారు. మంగళవారం రేగోడు ఎమ్మార్సీ వద్ద సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సెప్టెంబర్ ఒకటిన నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపాలని అన్నారు.

సెప్టెంబరు3 నుంచి జగదాంబ భవానీ దీక్షలు

అల్లాదుర్గం : సెప్టెంబరు3 నుంచి జగదంబా భవానీదీక్షలు ప్రారంభం కానున్నట్లు బంజారాభేరి జిల్లా నాయకుడు మోహన్‌రాథోడ్, నాయకులు హన్మానాయక్ తెలిపారు. వారు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ భవానీ వ్రత మహోత్సవాలను సెప్టెంబరు3 నుంచి 23 వరకు ఈ దీక్షలు నిర్వహించుకోవాలని వారు కోరారు.

గణేశ శరణం... శరణం గణేశా

మెదక్:మెదక్‌పట్టణంలో వినాయకులు నిత్యపూజలు అందుకుంటున్నారు. నవరాత్రోత్సవాల్లో భాగంగా పట్టణమంతటా వీధివీధినా.. గల్లిగల్లి గణేష ప్రతిమలు నెలకొల్పారు. పోటాపోటీగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాలతో మండపాలవద్ద కార్యక్రమాల నిర్వహణకు అడ్డంకిగా మారిందని నిర్వాహకులు తెలుపుతున్నారు. న్యూమార్కెట్‌లో సుమారు 25 సంవత్సరాలుగా గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్న యూత్ ఈ యేడు సిల్వర్ జూబ్లీ జరుపుకుంటున్నారు. ఫతేనగర్‌లో యూత్ అసోసియేషన్‌ఆధ్వర్యంలో నెలకొల్పిన 16అడుగుల వినాయకుడు అందరినీ ఆకట్టుకుంటున్నాడు. ఈ గణేష్ మండప నిర్వాహకులు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో పేదవిద్యార్థులకు పుస్తకాలు, పలకలు, పెన్నులు, నోటుబుక్కులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వెంకట్రావ్‌నగర్‌లో నెలకొల్పిన గణేష్‌ప్రతిమ బాలలను ఆకట్టుకుంటోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో జరిపే పూజల్లో బాలలు పాల్గొంటున్నారు.




వెంకట్రావ్‌నగర్‌లో బాలలచే పూజలు అందుకుంటున్న గణనాథుడు, గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్

బొజ్జగణపయ్యకు జై

మెదక్ అర్బన్: జిల్లాకేంద్రంలో వివిధ మండపాల్లో ఏర్పాటుచేసిన వినాయకుల వద్ద పూజలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం జంబికుంటలోని గణనాథుని వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్‌చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సంగమేశ్వర్, శ్రీకాంత్, రమేశ్, రాగం శ్రీనుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం.. జీవనానికి దోహదం..!



శిలాఫలకం వద్దే వ్యాపారం

రామాయంపేట: అదీ పాతహైవేపై వీధి దీపాల ప్రారంభ శిలాఫలకం. రోడ్డు ఆనుకుని దీన్ని కాంట్రాక్టర్ ఏర్పాటు చేశాడు. అయితే రానూ రానూ దాని ఎదుటే ఫుట్‌పాత్ వ్యాపారాలు మొదలయ్యాయి. దీంతో ఆ శిలాఫలకాన్ని తన దుకాణంగా మార్చి ఓ వ్యక్తి చిన్నపాటి వ్యాపారం సాగిస్తున్నాడు. కిరోసిన్ స్టవ్‌లకు సంబంధించిన దుకాణాన్ని దాంట్లోనే కొనసాగిస్తూ జీవనం గడుపుతున్నాడు. ఇదివరకు మెదక్ రహదారిలో ఉన్న ఆయన డబ్బా పోలీస్ స్టేషన్ నిర్మాణంతో కోల్పోగా.. కొన్నాళ్లుగా శిలాఫలకమే ఆయనకు అడ్డాగా మారడం విశేషం.

'మధ్యాహ్నభోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలి'

మెదక్ రూరల్: మధ్యాహ్నభోజన కార్మికుల పెండింగ్ వేతనాలు, బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్నభోజన కార్మికుల జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్నభోజన కార్మికులకు గత విద్యాసంవత్సరం మార్చి, ఏప్రిల్ నెలల, 2017 విద్యాసంవత్సరం జూన్, జూలై నాలుగునెలల వేతనాలు, బిల్లులు చెల్లించకపోవడం దారుణమన్నారు. కార్మికులకు ప్రతినెలా బిల్లులు రాకపోవడంతో రోజూ కూరగాయలు, ఇతర సామగ్రి ఎలా కొనుగోలు చేస్తారని ప్రశ్నించారు. వెంటనే వారికి రావాల్సిన బిల్లులు అందజేయాలని కోరారు.

నేడు మున్సిపల్ సర్వసభ్య సమావేశం

మెదక్ మున్సిపాలిటీ: మున్సిపల్ సర్వసభ్య సమావేశం నేడు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ప్రసాద్‌రావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి అన్ని విభాగాల అధికారులు పాల్గొంటారని, మున్సిపల్ పరిధిలోని కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

'దీక్షా దివస్‌ను విజయవంతం చేయండి'

చిన్నశంకరంపేట: దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని వివిధసంఘాల బాధ్యులు కోరారు. మంగళవారం విద్యావనరుల కేంద్రంలో వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపెన్షన్ విధానం రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

'సామాజిక సేవలో పాలు పంచుకోవాలి'



శిశుమందిర్‌లో మాట్లాడుతున్న విద్యాపీఠ రాష్ట్ర కార్యదర్శి విద్వాన్‌రెడ్డి

పెద్దశంకరంపేట: సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు సామాజిక సేవలో పాలు పంచుకోవాలని సరస్వతి విద్యాపీఠ రాష్ట్ర కార్యదర్శి విద్వాన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దశంకరంపేట సరస్వతి శిశుమందిరంలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పూర్వవిద్యార్థులు కమిటీలుగా ఏర్పడి శిశుమందిరాలలో కార్పొరేట్‌కు దీటుగా విద్యను అందించేందుకు తమవంతు కృషి చేయాలన్నారు. వెనుకబడిన ప్రాంతాలలో పూర్వవిద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బాల సంస్కార కేంద్రాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు వీరప్ప, ఆచార్యులు సత్యనారాయణ, జైహింద్‌రెడ్డి, పూర్వ విద్యార్థి పరిషత్ బాధ్యులు, రవివర్మ, శ్రీహరి, రామక్రిష్ణ, సర్వేశ్వర్, మహేష్, శైలేష్, బాల్‌రాజ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

'నాయీబ్రాహ్మణ సంఘానికి ప్రభుత్వం సహకరించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకుడు సత్యనారాయణ

టేక్మాల్: నాయీబ్రాహ్మణ సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం సహాయసహకారాలు అందించాలని తెలంగాణరాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు సత్యనారాయణ, ఆకాశవేని అన్నారు. మంగళవారం టేక్మాల్‌లోని గాంధీభవనంలో జరిగిన నాయీ బ్రాహ్మణ సంఘం మండల స్థాయి సమావేశానికి హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల సంఘం ఫెడరేషన్ ఏర్పాటుచేయాలని, రాజకీయంగా ఎదుగుదలకు రిజర్వేషన్లు కల్పించాలని, 45 సంవత్సరాలు వయసులో ఉన్న వారికి వృద్ధాప్య పెన్షన్ కల్పించాలని డిమాండ్ చేశారు. నాయీ బ్రాహ్మణుల కోసం రూ. 250 కోట్లు కేటాయించడంపై వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి, సురేశ్, సిద్ధిరాములు, యాదయ్య, సంగమేశ్వర్, శంకర్, రాజారాం, శివమల్లయ్య, వేణుగోపాల్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకు నిరసన పోస్టర్ల విడుదల



పోస్టర్లను విడుదల చేస్తున్న టీపీటీఎఫ్ నేతలు

రామాయంపేట:సీపీఎస్‌విధాన రద్దుపై పోరాటం ఆగదని టీపీటీఎఫ్ రామాయం పేట, నిజాంపేట మండలాల టీపీటీఎఫ్ నేతలు వెంకటస్వామి, రాములు, రాజ య్యలు ప్రకటించారు. ఇందుకు వ్యతిరేకంగా సామూహిక సెలవులు పెట్టి నిరసన తీవ్ర తరం చేయనున్నామన్నారు. ఈ మేరకు మంగళవారం పెన్షన్ విద్రోహ దినం పోస్ట ర్లను రామాయంపేటలో విడుదల చేశారు. సెప్టెంబర్ 1న పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలంటూ జిల్లా కేంద్రమైన మెదక్ కలెక్టరేట్ వద్ద నిర్వహించే ఆందోళనకు ఉపాధ్యాయులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు

వినాయక మండపం వద్ద దేదీప్యమానంగా దీపాలంకరణ



108 రకాల వంటకాలతో మహానైవేద్యం, ఓంకారాకృతిలో దీపాలు, స్వస్తిక్ ఆకారంలో జ్యోతులు, లింగాకారంలో దీపాలంకరణ

మెదక్: వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా ఐదో రోజు మంగళవారం మెదక్ పట్టణంలోని వెంకట్రావ్‌నగర్ కాలనీ వినాయకుడి వద్ద వివిధ ఆకృతులతో భక్తులు దీపాలంకరణ చేయడం విశేషంగా ఆకర్షించింది. మెదక్ పట్టణంలో వెంకట్రావ్‌నగర్ వినాయక మండపం వద్ద కాలనీ వాసులు పలురకాల ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తుండడం విశేషం. స్వస్తిక్ ఆకృతిలో దీపాలంకరణ ప్రత్యేక శోభనిచ్చింది. అదే విధంగా శంఖం, త్రిశూలం ఆకృతుల్లో దీపాలను అలంకరించారు. స్వామికి ప్రత్యేకపూజల సందర్భంగా 108రకాల వంటకాలతో మహానైవేద్యం సమర్పించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో నర్సింహారెడ్డి

'ఎంఈవో పనితీరు ఎంతో ఆదర్శం'

రామాయంపేట: ఎంఈవో నర్సింహారెడ్డి పనితీరు ఎంతో ఆదర్శంగా నిలిచిందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు రాగి రాములు అన్నారు. స్థానిక బాలికల పాఠశాలలో ఎంఈవో పదవీ విరమణను పురస్కరించుకుని మంగళవారం సన్మానసభ ఏర్పాటైంది. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ నర్సింహారెడ్డి తన పదవికే వన్నె తెచ్చారని కొనియాడారు. ప్రభుత్వ బాలికల హైస్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది మాట్లాడుతూ ఎంఈవో నర్సింహారెడ్డి పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికపుడు తీర్చగలిగాడన్నారు. అంతకుముందు ఎంఈవోను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు.

యువజన సంఘాల సమితి మండల అధ్యక్షుడిగా నరేందర్



నరేందర్

టేక్మాల్: టేక్మాల్ మండల యువజన సంఘాల సమితి అధ్యక్షుడిగా టేక్మాల్‌కు చెందిన నరేందర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు వేణుగోపాలకృష్ణ, జిల్లా అధ్యక్షుడు గాలిరెడ్డి తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా వీ.కుమార్, ఉపాధ్యక్షులుగా ఇర్షద్, మాణ్యికం, సహాయ కార్యదర్శిగా నర్సింలు, కోశాధికారిగా శంకర్, ప్రచార కార్యదర్శిగా ప్రశాంత్, సాంస్కృతిక కార్య దర్శిగా శేఖర్‌నాయక్, మండల ఆర్గనైజర్‌గా యాదయ్య, సంగయ్య, టేక్మాల్ పట్టణ అధ్యక్షుడిగా మజార్, సలహాదారులుగా ఏ.పాపయ్య, సాయిలు ఎన్నికైనట్లు ఓ ప్రకటనలో తెలిపారు.

పుట్టిన రోజున మొక్కలు నాటిన ఎస్ఐ



మొక్కను నాటుతున్న ఎస్ఐ కుటుంబ సభ్యులు

రేగోడు: పుట్టినరోజును ఒకమొక్కను నాటి సంరక్షించాలని ఎస్ఐ జానయ్యఅన్నారు. మంగళవారం రేగోడు కస్తూర్బా పాఠశాలలో కుమారుడి పుట్టినరోజును పురస్కరించుకొని కుటుంబసభ్యులతో ఎస్ఐ జానయ్య మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్పీ సింగ్, ఎంఈవో అశోక్‌రావు, కేజీబీవీ ప్రిన్సిపాల్ స్వయం ప్రభ తదితరులు ఉన్నారు.

పాపన్నపేటలో 3కే రన్

• ప్రారంభించిన ఎంపీపీ పవిత్ర

పాపన్నపేట: ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా మండలకేంద్రం పాపన్నపేటలో 3కే, 2కే రన్ నిర్వహించడంపై ఆమె సంతోషం వ్యక్తం చేశారు. పాపన్నపేట ఉన్నతపాఠశాల పీడీ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బాలురకు 3కే, బాలికలకు 2కేలను నిర్వహించారు. ఈ పరుగు పందెంలో ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలైన బాల, బాలికలకు ఎంపీపీ బహుమతులను ప్రదానం చేశారు. ఈ బహుమతులను కొల్చారం మండలం రాంపూర్‌కు చెందిన రాంరెడ్డి బహుమతులకు ఆర్థికసాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సూర్యకళ, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నేడు మండల స్థాయి సైన్స్ సెమినార్

మెదక్ అర్బన్: 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు బుధవారం మండలస్థాయి సైన్స్ సెమినార్ ఆయా మండల కేంద్రాల్లో ఉంటుందని జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తెలిపారు. స్వచ్ఛభారత్‌లో సైన్స్ అండ్ టెక్నాలజీ పాత్ర, వాగ్దానాలు, సవాళ్లు అనే అంశంపై సెమినార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. సెమినార్‌లో మొదటిస్థానం సాధించిన వారు సెప్టెంబర్ 12న మెదక్‌లోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహించే జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌లో పాల్గొనాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

సామూహిక సెలవుకు పీఆర్టీయూ పూర్తి మద్దతు

మెదక్ అర్బన్: సీపీఎస్ రద్దు ఉద్యమాలకు, సామూహిక సెలవుకు పీఆర్టీయూ పూర్తి మద్దతునిస్తుందని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్‌కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

టీఆర్ఎస్ కార్యకర్తకు పార్టీ ఆర్థికసాయం

పెద్దశంకరంపేట : టీఆర్ఎస్‌పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూఅండగా ఉంటుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. గత సంవత్సరం మృతిచెందిన మండల పరిధిలోని మాడ్చేట్‌పల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త చంద్రయ్య మృతి చెందడంతో పార్టీ తరపున మంజూరైన రూ. 2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును మంగళవారం నారాయణఖేడ్‌లో కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పేట మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు విజయరామరాజు నాయకులు రవీందర్‌నాయక్, అడివయ్య, తదితరులు పాల్గొన్నారు.



మృతుడి భార్యకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

• సిద్దార్థ్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్‌చౌదరి



విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న శ్రీనివాస్‌చౌదరి

మెదక్ అర్బన్: విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో రాణించాలని సిద్ధార్థ్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్‌చౌదరి పిలుపునిచ్చారు. మంగళవారం జాతీయ క్రీడాదినోత్సవాన్ని సిద్ధార్థ్ విజ్డం స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పలు క్రీడాపోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ధ్యాన్‌చంద్‌గా తయారై దేశప్రతిష్టను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సంధ్యారాణి, వివిధ స్కూళ్ల ప్రిన్సిపాల్స్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కాగా తెలుగుభాష, జాతీయ క్రీడా దినోత్సవాన్ని మెదక్ గీతా హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటలపోటీలను నిర్వహించారు. ఉత్తమ ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తెలుగుభాష గొప్పతనంపై వ్యాసరచన, ఏకపాత్రాభినయ, ఉపన్యాస, పాటల పోటీలు నిర్వహించి, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గీతా విద్యాసంస్థల కరస్పాండెంట్ మాధవీ రామాంజనేయులు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవికుమార్, అకడమిక్ ఇన్‌చార్జి సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పచ్చదనంతోనే ప్రగతి : మెదక్ ఆర్డీవో నగేష్



మొక్కను నాటుతున్న ఆర్డీవో నగేష్

టేక్మాల్: పచ్చదనంతోనే ప్రగతి సాధ్యమవుతుందని మెదక్ ఆర్డీవో నగేష్ అన్నారు. మంగళవారం టేక్మాల్ మండలంలోని శాబాద్‌తండా, అసన్ మహ్మద్‌పల్లి తండా తదితర గ్రామాల్లో మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. టేకు మొక్కలు, ఈత వనాలు తదితర మొక్కలను చెరువులు, పొలాల గట్లపైన నాటేందుకు రైతులను చైతన్యం చేయాలని ఆర్డీవో సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

'జాతీయ సదస్సుకు తరలాలి'



మాట్లాడుతున్న సంఘం జిల్లా అధికార ప్రతినిధి సంగుస్వామి

రామాయంపేట: రజకులు చైతన్యమైతేనే సమస్యలు సాధించవచ్చని ఆ సంఘం జిల్లా అధికార ప్రతినిధి సంగు స్వామి అన్నారు. మంగళవారం రామాయంపేట వచ్చిన సంద ర్భంగా విలేకరులతో మాట్లా డుతూ సెప్టెంబర్ 9న నగరంలో జరిగే రజక జాతీయ సదస్సుకు జిల్లా నుంచి అత్య ధిక సంఖ్యలో తరలి వెళ్లాలని కోరారు. సమావేశంలో రామా యంపేట, నిజాంపేట మండ లాల నాయకులు వెంకటి, పోచయ్య, సిద్దిరాంలు ఉన్నారు. కాగా పట్టణ అధ్యక్షుడుగా కిషన్‌ను నియమిస్తూ సంగుస్వామి ఉత్తర్వులు జారీ చేశారు.

'సీపీఎస్ అంతం కోసం ఉద్యమం'



సభ్యత్వ నమోదు చేస్తున్న దృశ్యం

మెదక్ అర్బన్: సీపీఎస్ అంతం కోసం ఉద్యమిస్తామని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కాముని రమేశ్ పేర్కొన్నారు. మంగళవారం టీపీటీఎఫ్ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాల్లో ఉపాధ్యాయులందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్, హవేళీ ఘణ పూర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురేందర్, గోపాల్, ప్రవీణ్, జిల్లా కౌన్సిలర్లు నాగరాజు, పీర్‌సింగ్, లింగంగౌడ్, భాస్కర్‌రెడ్డి, నర్సింలు, ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

గొర్రెలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

చిలప్‌చెడ్: మండల పరిధిలోని సోమక్కపేట్, రాందాసుగూడ, చండూర్, అజ్జమర్రి గ్రామాల్లోని గొల్లకుర్మలకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం గొల్లకుర్మల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ప్రతి గ్రామంలోని గొల్లకుర్మ సభ్యుడికి 20గొర్రెలు, ఒక పోటేలును ఇస్తుందన్నారు. మొదటి విడతగా సంఘంలో సగం మందికి ఇవ్వనుండగా, రెండో విడతలో సగం మందికి పంపిణీ చేస్తామన్నారు. సోమక్కపేట్‌లో 55 మంది లబ్ధిదారులకు 1100గొర్రెలు, రాందాసుగూడలో 19 మంది లబ్ధిదారులకు 380, చండూర్‌లో 58మంది లబ్ధిదారులకు 1160గొర్రెలు, అజ్జమర్రిలో 74మంది లబ్ధిదారులకు 1480 గొర్రెలు పంపిణీ చేసినట్లు చెప్పారు. మత్స్యకారులకు వందశాతం సబ్సిడీతో చేప పిల్లలను పంపిణీ చేస్తామన్నారు. అదేవిధంగా రైతులకు 24గంటల పాటు కరెంటు ఇస్తామని, ఎరువుల కొరత లేకుండా సకాలంలో పంపిణీ చేశామన్నారు. రబీ సీజన్‌లో రైతులు పండించిన వరికి గిట్టుబాటు ధర కల్పించి ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షా20వేల ఎకరాలకు నీరు అందిస్తామన్నారు. ఇన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్‌రెడ్డి, ఎంపీపీ పద్మానర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు సున్నం సతీష్, మాజీ జడ్పీటీసీ రామాగౌడ్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, తహసీల్దార్ సాదత్, ఎంపీడీవో సత్యనారాయణ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లక్ష్మణ్, స్పెషల్ ఆఫీసర్ రత్నకర్, ఎంపీటీసీ లలిత ధర్మారెడ్డి, పీఏసీఎస్ చైర్‌పర్సన్ శోభ విశ్వంభరస్వామి, పీఆర్‌ఏఈ ప్రభాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి చిన్నినాయక్, సర్పంచులు లక్ష్మీరాజు, నగేశ్, నర్సమ్మ, నాయకులు పరుశ రాంరెడ్డి, దుర్గారెడ్డి, రామాగౌడ్, కిషన్‌రెడ్డి, కొన్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



సోమక్కపేట్‌లో లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



ఎమ్మెల్యేకు గొర్రె పిల్లను బహూకరిస్తున్న గొల్లకుర్మలు

'ఊరేగింపులో డీజేలు వద్దు'

నర్సాపూర్: వినాయక నవరాత్రుల సందర్భంగా నిమజ్జనం ఊరేగింపులో డీజేలకు అనుమతులు లేవని ఎస్ఐ వెంకట్‌రాజ్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 200లకు పైగా మండపాలు ఏర్పాటు చేయగా, పట్టణంలో 60 వరకు ఉన్నాయన్నారు. మండపాల వద్ద ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇతరులకు ఆటంకం కలగకుండా పోలీసులు ఎప్పటికప్పుడు నిర్వాహకులకు తగిన సూచనలు ఇస్తూ పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఊరేగింపు సందర్భంగా నిర్వాహకులు మద్యం సేవించకుడదని, ఇతరులను రెచ్చగొట్టె విధంగా ప్రసంగాలు చేయరాదన్నాని, వాహనాలను క్రమబపద్ధతిన ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన చేయాలని ఎస్ఐ సూచించారు.

సెల్‌ఫోన్ నెంబర్ అందుబాటులో...

పోలీస్‌స్టేషన్‌కు ఎవరైనా ఫోన్ చేయాలనుకుంటే ఇప్పటి వరకు ల్యాండ్‌లైన్‌కు మాత్రమే చేసేవారని ఇక నుంచి ప్రత్యేకంగా స్టేషన్‌లో సెల్‌ఫోన్ కూడా అందుబాటులో ఉంటుందని ఎస్ఐ వెంకట్‌రాజ్‌గౌడ్ పేర్కొన్నారు. స్టేషన్‌కు ఏదేని సమాచారమివ్వాలనుకుంటే సెల్‌ఫోన్ నెంబరు 9347963258కు ఫోన్ చేయాలని సూచించారు. ల్యాండ్ ఫోన్‌తో పాటు ఇది కూడా అందుబాటులో ఉంటుందన్నారు.

'రైతులు సేంద్రియ ఎరువులను వాడాలి'

శివ్వంపేట: రైతులు సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలని ఏడీఏ సురేఖ అన్నారు. మంగళవారం మండలంలోని ఉసిరికపల్లిలో రైతు బాలేష్ పొలంలో అమృత సేంద్రియ ఎరువులను తయారు చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల వాడకం వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని అన్నారు. రైతులు సేంద్రియ ఎరువులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో మాలతి, సిబ్బంది సమంత, నవీన్, రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో ఎంఈవో సమావేశం

శివ్వంపేట: మండల కేంద్రమైన శివ్వంపేట ఎంఆర్సీ కార్యాలయంలో త్రీఆర్‌పై ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణలో భాగంగా సమావేశం నిర్వహించినట్లు ఎంఈవో బుచ్యానాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన విద్యార్థులను గుర్తించి తెలుగు, ఇంగ్లీష్, గణితంలో చదువడం, రాయడంపై 60రోజులు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్పీ సాంబయ్య, వేణుగోపాల్, నారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శివసేన యూత్ అన్నదాన కార్యక్రమం

● పాల్గొన్న టీఆర్ఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు, సీఐ

నర్సాపూర్: పట్టణంలోని శివాలయం వీధిలో శివసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు మురళీధర్‌యాదవ్, సీఐ తిరుపతిరాజ్, తహసీల్దార్ మనోహర్‌చక్రవర్తి, ఎస్ఐ వెంకట్‌రాజ్‌గౌడ్, సర్పంచ్ వెంకటరమణారావు హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజేందర్, వార్డు సభ్యులు బుచ్చేస్‌యాదవ్, మల్లేశం, మాజీ వార్డు సభ్యులు యాదగిరి, రవి, నాయకుడు కంది ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 61శాతం రుబెల్లా వ్యాక్సిన్ పూర్తి

శివ్వంపేట: జిల్లాలో రుబెల్లా వ్యాక్సిన్ 61శాతం పూర్తయినట్లు డీఎంఅండ్‌హెచ్‌వో వెంకటేశ్వర్‌రావు పేర్కొన్నారు. మంగళవారం శివ్వంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో రుబెల్లా వ్యాక్సిన్ 61శాతం పూర్తయిందని, ప్రతి ఒక్కరూ ఈ టీకాలు వేసుకోవాలన్నారు. డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలని, త్వరలోనే ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24గంటల ఆసుపత్రిగా మారుస్తామన్నారు. ల్యాబ్, ఫార్మసిస్టు, ఆపరేషన్ థియేటర్‌తో పాటు శిథిలావస్థలో ఉన్న అదనపు ఆరోగ్య కేంద్రం భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్‌వో వెంకటేశ్వర్‌రావును డాక్టర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో రమేశ్, డీఐవో డాక్టర్ నవీన్, డాక్టర్ స్వర్ణలత, ఎంపీహెచ్‌వో దిగంబర్, సూపర్‌వైజర్ ప్రభు, సిబ్బంది ఉన్నారు.

'గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తాం'

కొల్చారం: గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని ఎనగండ్ల ఎంపీటీసీ కవితశ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మంగళవారం హరిత హారం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే కృషితో గ్రామానికి ఎక్కువగా నిధులు తీసుకొచ్చి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అహర్నిషలు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొగులయ్య, నాయకులు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

30, 31న సెల్ఫీ గణేశా కాంటెస్ట్

నర్సాపూర్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో సెల్ఫీ గణేశా కాంటెస్ట్ పోటీలు నిర్వహిస్తున్నామని ఎంఈవో జెమిని తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇన్నోవేర్ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 30, 31వ తేదీలో మండలంలోని ప్రతి పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు సెల్ఫీ గణేశా కాంటెస్ట్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. రంగులు వేయాల్సిన గణేశుడి చిత్రపటం, కలర్ పెన్సిల్స్‌ను విద్యా శాఖ ద్వారా ఉచితంగా విద్యార్థులకు అందజేస్తున్నామని చెప్పారు. విద్యార్థులు గణేశుడి బొమ్మను యాప్‌లో డౌన్‌లోడ్ చేసుకొని రంగులు వేసిన బొమ్మను యాప్‌లోనే అప్‌లోడ్ చేయాలని ఆమె సూచించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు కాంటెస్ట్ పోటీల సామాగ్రిని అందజేశారు.

పట్టణంలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో జెమిని మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పలు సలహాలు, సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో రిసోర్సు పర్సన్లు సామ్యానాయక్, సార రాజు, బ్యాగరి శేఖర్, సీఆర్పీ నర్సింహచారి, మండలంలోని ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ విద్రోహ దినం పోస్టర్ ఆవిష్కరణ

నర్సాపూర్‌రూరల్: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మంగళవారం సీపీఎస్ పోరాట సమితి ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినం వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ సెప్టెంబరు 1న సీపీఎస్ విధానం అమలులోకి వచ్చినందున ఆ రోజును పెన్షన్ విద్రోహ దినంగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాటిస్తూ ఒక్కరోజు సామూహిక సెలవు పెడుతున్నామన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సామూహిక సెలవులో సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు సామ్యానాయక్, లక్ష్మీనారాయణ, రామాకాంత్, రమేశ్‌రాజు, శ్రీనివాస్, వెంకటేశం, బుచ్చిరెడ్డి, పెంట్యానాయక్, జయసారమ్మ, శోభరాణి, సునీత, అమృత, సుమతి, శివపార్వతి, అనిత, రాజు, గణేష్, రవి తదితరులున్నారు.



వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

ఉద్యమానికి 'బేస్' సంపూర్ణ మద్దతు

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సెప్టెంబరు ఒకటిన తలపెట్టిన ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ బంజార ఎంప్లాయిస్ సేవా సంఘ్ జిల్లా అధ్యక్షుడు పెంట్యానాయక్ తెలిపారు. మంగళవారం నర్సాపూర్‌లో ఎంఈవో జెమినికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చేపట్టే లక్ష ఉద్యోగాల కల్పనలో జనాభా ప్రతిపాదికన గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు కల్పించాలని, 342 జీవో ప్రకారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు విరుద్ధంగా ఉన్న మెమో నెంబరు 26559ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బేస్ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి రాంచందర్, నాయకులు లాలు, శ్రీనివాస్, ఎల్‌కె.చందర్, చెన్నా, రాజు, గణేష్, ధన్ను తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత

● ఆత్మానంద ఆశ్రమ పీఠాధిపతి రాజయోగి వెంకటస్వామి

నర్సాపూర్‌రూరల్: ఆధ్యాత్మిక చింతనతోనే మనవుడికి ప్రశాంతత లభిస్తుందని రుస్తుంపేట ఆత్మనంద ఆశ్రమ పీఠాధిపతి రాజయోగి వెంకటస్వామి అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని బస్టాండు వద్దనున్న హనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి మాట్లాడుతూ ప్రజలకు ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత ఉంటుందని, భక్తిమార్గంలో ప్రయాణించినప్పుడే అంతా మంచే జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజేందర్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాల్దాస్ మల్లేశ్‌గౌడ్, ఆలయ ధర్మకర్త చెల్మేటి సంజీవ్, రుస్తుంపేట మాజీ సర్పంచ్ అశోక్, పూజారి హరిప్రసాద్‌శర్మతో పాటు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో 3డీలర్ పోస్టులు ఖాళీ

నర్సాపూర్: నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో మూడు డీలర్ పోస్టులు ఖాళీ ఉండటంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. పట్టణంలో ఎనిమది రేషన్ దుకాణాలుండగా, అందులో 11, 29, 13 నెంబర్ల దుకాణాల డీలర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో ఇతర దుకాణాలకు చెందిన డీలర్లను వీటికి ఇన్‌చార్జిలుగా నియమించి సరుకులను పంపిణీ చేస్తున్నారు. దీంతో వినియోగదారులకు సకాలంలో సరుకులు అందకా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి, సరుకులు సకాలంలో అందజేయాలని స్థానికులు కోరుతున్నారు.

'నాల్గో విడత రుణమాఫీ వెంటనే చేయాలి'

కొల్చారం: రైతులకు తక్షణమే నాల్గో విడత రుణమాఫీని అకౌంట్లలో వేయాలని బీజేపీ మండల నాయకుడు మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ చిన్నఘణాపూర్ గ్రామంలో కొన్ని రోజులుగా ఉన్నత ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంకు చుట్టు తిరిగినప్పటికీ రైతులకు ఆఖరి దశ రుణమాఫీ అందించడంలో అధికారులు విఫలమయ్యారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రుణమాఫీ రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు.

సినిమాలు
వెంకటేశ్వర(తూప్రాన్)
నేనే రాజు నేనే మంత్రి
పావని(వెల్దుర్తి)
ఫిదా

ఎల్లారెడ్డి కుంటను శుద్ధి చేయాలి

• కాళ్లకల్ పర్యటనలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

మనోహరాబాద్ (తూప్రాన్): మురుగుతో నిండి పోయిన ఎల్లారెడ్డికుంటను శుద్ధి చేసి మినీ ట్యాంకు బండ్ చేయాలని మెదక్ పార్లమెంట్ సభ్యుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి అధికారులకు సూచించారు. మంగళ వారం మనోహరాబాద్, మండలంలోని కాళ్లకల్‌లలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి చైర్మన్లు నర్సారెడ్డి, ఎలక్షన్‌రెడ్డి, భూంరెడ్డిలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాళ్లకల్‌లో హైవే రోడ్డు నుంచి పంచాయతీ కార్యాలయం వరకు పాదయాత్ర చేపట్టి, సమస్యలను పరిశీలించారు. కాళ్లకల్ గ్రామపంచాయతీ భవనం నిర్మాణం చేసేందుకు స్థలం చూపాలని ఆర్డీవో మధుకు సూచించారు. కాళ్లకల్‌కు మంజూరైన ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. గ్రామంలో రోడ్లను, మురుగు కాలువలను పరిశీలించారు. మనోహరాబాద్‌లో రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఆనంతరం మనోహరాబాద్ రైల్వేస్టేషన్ రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేస్తున్న ఎవెన్యూ ప్లాంటేషన్‌లో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి మొక్కను నాటారు. ఇందులో ఫాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ర్యాకల శేఖర్‌గౌడ్, ఎంపీటీసీ మెట్టు బాలకృష్ణరెడ్డి పాల్గొన్నారు.


మొక్కను నాటుతున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వంటేరు, ఎంపీలు

తూప్రాన్: తూప్రాన్ పట్టణంలోని వినాయక విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమం సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి, తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ వద్ద నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకుంటున్న అంబేద్కర్ సంఘం వినాయకుడు, సుభాష్ చంద్ర బోసు విగ్రహం వద్ద నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్న సుభాష్ వినాయకుడి వద్ద మంగళవారం సంతను పురస్కరించుకొని అన్నప్రసాద వితరణ చేపట్టారు. మెదక్ పార్లమెంట్ సభ్యుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి, తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డిలు వేర్వేరుగా పూజలు నిర్వహించారు. ఆర్డీసీ చైర్మన్ నర్సారెడ్డి, తెలంగాణఫుడ్స్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, గృహనిర్మాణ సంస్థ చైర్మన్ భూంరెడ్డి పాల్గొన్నారు.

ఎకరాకు రూ.30లక్షల పరిహారం ఇవ్వాలి

తూప్రాన్‌రూరల్: తూప్రాన్ మండలం నుంచి వెళుతున్న కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.30లక్షల చొప్పున పరిహారం చెల్లించి తగిన న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం తూప్రాన్‌లో మెదక్ పార్లమెంటు సభ్యుడు కొత్త ప్రభాకర్‌రెడ్డికి భూ నిర్వాసితుల పక్షాన వినతి పత్రాన్ని ఇచ్చినట్లు జిల్లా రైతుసంఘం నాయకుడు గడ్డం ప్రశాంత్‌కుమార్ తెలిపారు. భూములను నమ్ముకొని జీవిస్తున్న రైతులు ప్రాజెక్టు కోసం తమకున్న భూములను వదులుకుంటున్నందున పరిహారంతో పాటుగా వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. వినతి పత్రాన్ని ఇచ్చిన వారిలో రైతు సంఘం ప్రతినిధులు మన్నె శ్రీనివాసరావు, భాగ్యరాజ్, దశరథ, ఆబోతు వెంకటేశ్. పరమేశ్, నాగరాజ్ యాదవ్, గడ్డం చంద్రయ్య ఉన్నారు.

మధ్యాహ్న భోజనానికి నీటి కొరత


నీటి తొట్టివద్ద ప్లేట్లను కడుక్కుంటున్న విద్యార్థులు

తూప్రాన్‌రూరల్: మండల పరిధిలోని ఘనపూర్ ఉన్నత పాఠశాలలో నీటి సమస్య ఏర్పడింది. మధ్యాహ్న భోజనం చేయడానికి ప్లేట్లను, చేతులను కడుక్కోవాలంటే నీళ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజూ భోజనాలు చేసే సమయంలో ప్లేట్లు పట్టుకొని కడుక్కోవడానికి రోడ్డు దాటి, ఆరు బయటకు వెళ్లి ఇళ్ల ముందున్న నీటి తొట్లల్లో నిలువ ఉన్న నీళ్లను వాడుకుంటున్నారు. నిత్యం ఇదే గోస పడుతున్నారు. వంట కాలకు, తాగడానికి, కడుక్కోవడానికి పాఠశాలలో నీటి సౌకర్యం అసలే లేదు. చాలా రోజుల నుంచి ఈ సమస్య నెలకొని ఉన్నా, అధికారులకు గ్రామస్థులు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదు. మరుగుదొడ్లలో సైతం నీళ్ల వసతి లేక కంపు కొడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని పాఠశాలలో నీటి సౌకర్యం కల్పించి విద్యార్థుల తిప్పలు తీర్చాలని ఘనపూర్ గ్రామస్థులు కోరుతున్నారు.

పంటను ధ్వంసం చేసిన అడవి పందులు

చేగుంట: అడవి పందుల దాడిలో మొక్కజొన్న పంటలు ధ్వంసమవుతున్నాయి. మండల పరిధిలోని పలు గ్రామాలల్లో అడవి పందులు మొక్కజొన్న చేనుల్లోకి వచ్చి కంకులను పాడుచేస్తున్నాయి.రెడ్డిపల్లి గ్రామ శివారులోని రంగంపేట కిషన్ అనే రైతుకు సంబంధించిన ఎకరా పంటను అడవి పందులు దాడి చేసి పూర్తిగా ధ్వంసం చేశాయి. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు పండిస్తుంటే అడవి పందుల దాడితో సర్వం కోల్పోతున్నామని కాపాలాకు పోవాలన్నా భయంగా ఉందంటూ రైతులు వాపోతున్నారు.

శ్మశానవాటిక స్థలం కోసం ధర్నా

చేగుంట: మండల కేంద్రమైన చేగుంటలో దళితులకు శ్మశానవాటికకు దారి చూపించాలని కోరుతూ దళితులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. చేగుంటలోని సర్వే నంబర్ 136లో 30 గుంటల భూమిని శ్మశానవాటిక కోసం కొనుగోలు చేయగా దారిని ఇతరులు కబ్జా చేయడంతో శ్మశానవాటికకు పోలేకపోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా నుంచి కాపాడాలని, శ్మశానవాటికకు కాంపౌండ్ నిర్మించి బోర్డు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లేషం, జిల్లా కమిటీ సభ్యులు ఆదిరాజు హాజరై సంఘీభావం ప్రకటిస్తూ దారి చూపించాలని నినాదాలు చేశారు. అనంతరం ఉపతహసీల్దార్ సంతోష్‌కు వినతిపత్రం అందించారు. ధర్నా కార్యక్రమంలో దుర్గయ్య, నర్సింలు, యాదగిరి, నర్సింలు, దశరథ్, శాంతమ్మ పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన తహసీల్దార్

నార్సింగి(చేగుంట): మండల పరిధిలోని సంకాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను నార్సింగి తహసీల్దార్ కృష్ణవేణి మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈసందర్భంగా పాఠశాలల్లోని అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. అదే విధంగా విద్యార్థులకోసం వండుతున్న మధ్యాహ్నభోజనం పరిశీలించి నాణ్యతతో వంటలు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణ బిల్లులు అందజేత

చేగుంట: వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి చెక్కులను మంగళవారం అందజేశారు. చేగుంటలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి రూ.12 వేల చొప్పున చెక్కులను ఈవో భిక్షపతి అందజేశారు. వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నందున ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని పరిశుభ్రవాతావరణం ఏర్పాటు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

'క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలి'

చేగుంట: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని చేగుంట ఎస్ఐ సత్యనారాయణ పిలుపునిచ్చారు. జాతీయ క్రీడల దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని వడియారం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో జరిగిన సమావేశానికి ఎంపీపీ రమతో పాటు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అల్లిరమ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ, గణేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాలలో గణనాథుల సందడి

వెల్దుర్తి: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వెల్దుర్తి మండల వ్యాప్తంగా గ్రామాల్లో గణనాథుల సందడి నెలకొంది. అన్ని గ్రామ చావిడిల వద్ద దేవాలయాలు, కుల, యువజన సంఘాలు, బాల గణేష్ మండ లి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుల వద్ద నిత్యం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. హస్తాల్‌పూర్‌లో శ్రీరాం యూత్ ఆధ్వర్యంలో భారీ విగ్రహాన్ని ప్రతిష్ఠించగా గ్రామ సమీపంలోని గంగిరెద్దుల కాలనీలో గణనాథుడిని నిలిపి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం నిమజ్జన కార్యక్రమంలో భాగంగా భక్తి ర్యాలీని కాలనీ నుంచి మెల్లూరు సమీపంలో గల పోచమ్మ ఆలయం వరకు చేపట్టి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గణేష్ నిమజ్జనోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు.


నిమజ్జనోత్సవంలో యూత్ సభ్యుల ర్యాలీ

'కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలి'

చేగుంట: కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రఘునందన్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన చేగుంటలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో మంగళవారం మండలస్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాలు తెలంగాణరాష్ట్రంలో అధికార కైవసం కోసం అనేక రకాలుగా సహకారం అందిస్తున్నారని, కార్యకర్తలంతా తమతమ స్థాయిని మెరుగుపర్చుకొని పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. బూత్‌స్థాయి నుంచి పార్టీ నిర్మాణం జరిగినందువల్ల కార్యకర్తలంతా తమ బూత్ పరిధిలో అన్ని ఓట్లను బీజేపీకి పడేలా కృషి చేయాలన్నారు. ఈసమావేశంలో బీజేపీ మండలపార్టీ అధ్యక్షుడు దొంతిరెడ్డి ఎల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి భూపాల్‌తో పాటు మండలస్థాయి కార్యవర్గ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.


చేగుంటలో మాట్లాడుతున్న రఘునందన్‌రావు

ఇబ్రహీంపూర్‌లో మాతృభాషాదినోత్సవం

చేగుంట:జాతీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో మంగళవారం జాతీయ మాతృభాషాదినోత్సవం, జాతీయ క్రీడాదినోత్సవాలను పురస్కరించుకుని హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్, చదువుల తల్లి సరస్వతి ఫొటోలకు పూలమాలలు వేసి ఘనంగా పండుగల గురించి మాట్లాడారు. మాతృభాషపై మమకారం ప్రతి ఒక్కరికీ ఉండాలని, క్రీడల పట్ల విద్యార్థులు ఆసక్తి పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకరాజు, ఉపాధ్యాయులు మహేష్, ధనుంజయ, ప్రకాశ్, అర్చన, నరేష్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ గౌడజన హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఎన్నిక

తూప్రాన్: తెలంగాణ గౌడజన హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా కమిటీని రాష్ట్ర అధికార ప్రతినిధి కొండాపురం బాల్‌రాజ్‌గౌడ్ మంగళవారం ప్రకటించారు. తెలంగాణ గౌడజన హక్కుల పోరాట సమితి గౌరవ అధ్యక్షుడిగా ఆకుల మల్లేశంగౌడ్ (నార్సింగి), అధ్యక్షుడిగా హన్మాద్రి బాలాగౌడ్ (వెల్దుర్తి), ఉపాధ్యక్షుడుగా కోడూరి రమేష్‌గౌడ్, బద్ధిగారి పోషగౌడ్, బక్కన్నగారి ఎల్లాగౌడ్, ప్రధానకార్యదర్శులుగా బుచ్చన్నగారి కిషన్‌గౌడ్, లింగన్నగారి లక్ష్మన్‌గౌడ్, కార్యదర్శులుగా టెక్‌మాల్ దుర్గాగౌడ్, కాసులబాద్ హరిబాబు గౌడ్, చింతకింది ముత్యాలుగౌడ్, కోశాధికారిగా బస్వన్నగారి శ్రీనివాస్‌గౌడ్, ప్రచారకార్యదర్శులుగా గూడురి అరవింద్‌గౌడ్, జట్టు నర్సాగౌడ్ తదితరులను ఎన్నుకున్నట్లు బాల్‌రాజ్‌గౌడ్ పేర్కొన్నారు.

భూ రికార్డుల పరిశీలన

నార్సింగి(చేగుంట): మండలకేంద్రమైన నార్సింగిలో భూ సర్వే వివరాలను తహసీల్దార్ కృష్ణవేణి మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వం చేపట్టిన భూ సమస్యల పరిష్కారం కోసం రికార్డులలో, రైతుల వద్ద ఉన్న పాసుపుస్తకాల్లో ఉన్న భూముల వివరాలను సరిచూసారు. రైతుల వద్ద ఉన్న సమగ్ర సమాచారాన్ని రెవెన్యూ రికార్డులతో సరిపోల్చారు. ప్రభుత్వం ఎకరాకు రూ.4 వేల చొప్పున అందించనున్నందున భూ రికార్డులను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఆర్ఐ నాగవర్ధన్, వీఆర్‌వోలు కిషన్, భూమయ్య పాల్గొన్నారు.

గౌడ జన హక్కుల పోరాట సమితి అధ్యక్షుడిగా బాలాగౌడ్

వెల్దుర్తి: తెలంగాణ గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా వెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన బాలాగౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాసాయిపేటకు చెందిన లక్ష్మణ్‌గౌడ్‌లు ఎన్నికయ్యారు.

కరాటేలో పతకాల వేట

- జాతీయస్థాయిలో రాణిస్తున్న దుబ్బాక జడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు
- ప్రోత్సాహం ఉంటే మరింత రాణింపు
- పీడీ, కరాటే శిక్షకుడి ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ

దుబ్బాక: కరాటే అనేది ఎవరికి వారు రక్షించుకునేందుకు నేర్చుకునే యుద్ధవిద్య. ఆత్మరక్షణకు, ఆత్మవిశ్వాసానికి ఇది ఎంతో తోడ్పడుతుంది. దుబ్బాక జడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులుఉ దీనిపై ఎంతో ఆసక్తి చూపుతున్నారు. రెజియోంకి చోటోకాన్ స్పోర్ట్స్ కరాటేలో వీరు సత్తా చాటుతున్నారు. వీరిలో ఈ విద్య నైపుణ్యాన్ని పెంచేందుకు ధర్మాజీపేటకు చెందిన బురాని శ్రీకాంత్ అనే శిక్షకుడు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. అలాగే పాఠశాల పీడీ సౌందర్య విద్యార్థులకు మరింత ప్రోత్సాహం అందిస్తున్నారు. ప్రభుత్వం ఆర్ఎంఎస్ ద్వారా సహాయం అందిస్తుంది. దీంతో విద్యార్థినులు జాతీయస్థాయి కరాటేలో బంగారు పతకాలను సొంతం చేసుకుంటున్నారు. ఇటీవల సికింద్రాబాద్‌లోని బోడుప్పల్‌లో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులకు బంగారు పతకాలు, ముగ్గురికి వెండి పతకాలు లభించాయి. విద్యార్థినుల ప్రతిభ ప్రదర్శనకు స్థానిక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి ప్రశంసపత్రాలను అందించారు. పాఠశాలలో సుమారు 500 మందికి పూర్తిస్థాయి శిక్షణను అందిస్తున్నారు. విద్యార్థినులు కూడా మంచి ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. ఆసక్తిగా కరాటే నేర్చుకుంటున్నారు.

ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం

జపాన్‌కు సంబంధించిన కరాటే మనదేశంలో మంచి ప్రాధాన్యం సాధించింది. కరాటే అనేది ఎలాంటి ఆయుధాలు లేకుండా ఆత్మరక్షణకు నేర్చుకునే విద్య. ప్రాశ్చాత్య దేశాల్లో ఇప్పుడు వేలాది పాఠశాలల్లో దీన్ని ప్రత్యేక పాఠ్యాంశంగా చేర్చారు. తెలంగాణ ప్రభుత్వం ఆడపిల్లల రక్షణకు కరాటే విద్యకు ప్రాముఖ్యం ఇస్తోంది. పాఠశాలల్లో ప్రత్యేక తరగతిగా అనుమతినిచ్చింది. మహిళలు తమని తాము దాడుల నుంచి రక్షించుకునేందుకు షీటీంలు కూడా కరాటేపై ప్రత్యేక తరగతుల ద్వారా శిక్షణ ఇస్తున్నారు. ఇక ఈ విద్య ద్వారా విద్యార్థుల్లో



కరాటే ప్రాక్టీస్ చేస్తున్న విద్యార్థినులు

ఏకాగ్రత, ఆత్మస్థైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. అలాగే స్వీయ నియంత్రణ, సంకల్ప బలం పెరుగుతుంది.

ప్రత్యేక దుస్తులు కరువు

ప్రభుత్వ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులు పూర్తిగా పేదరికంలో మగ్గుతున్న కుటుంబాలకు చెందిన వారు. వీరిలో చాలామంది హాస్టళ్లలో ఉండి చదువుతున్నారు. ప్రభుత్వం అందించే దుస్తులతోనే చదువు కొనసాగిస్తున్నవారే అధికంగా ఉన్నారు. కరాటే విద్య నేర్చుకోవడానికి ప్రత్యేక దుస్తులు ఉండాల్సిన అవసరం ఉంది. దుస్తులు లేకపోవడంతో చాలామంది విద్యార్థినులు పోటీలకు వెళ్లడం లేదు. వివిధ చోట్ల నిర్వహించే జాతీయస్థాయి పోటీలకు వెళ్లాలంటే ప్రయాణ భారం కూడా మోయాల్సి ఉంటుంది. వాటిని భరించలేక చాలామంది వెళ్లడం లేదు. దీంతో వీరి ప్రతిభ వెలుగులోకి రావడంలేదని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.




కరాటే ప్రాక్టీస్ చేస్తున్న విద్యార్థినులు, పతకాలు, ప్రశంసా ప్రతాలతో విద్యార్థినులు (ఫైల్)

జాతీయస్థాయికి చేరడం హర్షణీయం



కరాటేలో బాలికలు ఉత్సాహంగా ముందుకెళ్తున్నారు. మా పాఠశాలల్లోని విద్యార్థినులు అన్ని రకాల క్రీడల్లో రాణిస్తున్నారు. కరాటేలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి జాతీయ స్థాయిలో సత్తా చాటారు. హెచ్ఎం పుష్పవేణి, విద్యార్థినుల తల్లితండ్రుల ప్రోత్సాహం వల్లే ఇది సాధ్యమైంది. అన్ని రకాల అవాంతరాలను అధిరోహించి విద్యార్థినులు కరాటే నేర్చుకుంటున్నారు. కరాటే నేర్చుకునే విద్యార్థినులకు ప్రభుత్వం ఆర్ఎంఎస్ పథకం ద్వారా ఇచ్చే కొద్దిపాటి నిధులను సద్వినియోగం చేసుకుంటున్నాం.

- సౌందర్య, పీడీ, జడ్పీ బాలికోన్నత పాఠశాల, దుబ్బాక

ఆడపిల్లలకు కరాటే అవసరం



నేను పదోతరగతి చదువుతున్నా. కరాటే వల్ల నాకు చదువులో ఏకాగ్రత పెరిగింది. అలాగే ఆత్మవిశ్వాసం పెరిగింది. కరాటే ఎంతో ధైర్యాన్ని ఇస్తుంది. ఆత్మరక్షణ పొందవచ్చనే ధీమా ఉంటుంది. దీనికోసం నిరంతరం శ్రమించాను. మా నాన్న ప్రోత్సాహం, ఉపాధ్యాయుల సహకారంతో జాతీయస్థాయిలో బంగారు పథకం సాధించగలిగా. ప్రతి ఆడపిల్లకు కరాటే అవసరమనేది నా అభిప్రాయం. దీంతో జీవితంలో ఎంతటి సమస్యనైనా ఎదుర్కోగలుగుతాం.

- బడుగు దీప, విద్యార్థిని, బంగారు పతకం గ్రహీత

ప్రోత్సాహం ఉంటే అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారు



విద్యార్థినులు క్రమశిక్షణతో కరాటే నేర్చుకుంటున్నారు. జాతీయ స్థాయిలో ఇద్దరికీ బంగారు పథకాలు, ముగ్గురికి వెండిపథకాలు రావడం గొప్ప విషయమే. వారు నిరంతరం శ్రమించి, తరగతులకు వస్తున్నారు. వ్యక్తిగత సమస్యలను కూడా పక్కనపెట్టి కరాటే నేర్చుకుంటున్నారు. పాఠశాలలో 500 మంది కరాటేలో శిక్షణ పొందుతున్నారు. వీరిలో నైపుణ్యం ప్రదర్శిస్తున్న విద్యార్థినులు బహుమతులు గెలుచుకుంటున్నారు. వీరికి మరింత ప్రోత్సాహం లభిస్తే అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారు. వీరిలో చాలామంది కనీసం కరాటే దుస్తులు సమకూర్చుకునే ఆర్థిక స్థోమతలేని వారు ఉన్నారు.

- బురాని శ్రీకాంత్, కరాటే శిక్షకుడు

క్రమశిక్షణ అలవడుతుంది



కరాటేతో ప్రత్యర్థులను ఎలా ఎదుర్కోవాలో తెలుస్తుంది. మంచి ఆలోచనలు మనలో వచ్చేలా తోడ్పడుతుంంది. క్రమశిక్షణ కూడా అలవరుస్తుంది. ప్రతి విషయంలో విజయం కచ్చితంగా వస్తుందనే ధీమా మనలో కలుగుతుంది. చదువుపై శ్రద్ధ కలిగేలా చేస్తుంది. మానసికోల్లాసం కలుగుతుంది.

- శ్వేత, విద్యార్థిని, పదోతరగతి

హిందువుల ఆదిదైవం వినాయకుడు. ఆయనకు చేసే సేవ అంటే అందరికీ ఇష్టమే. నవరాత్రుల్లో మండపాన్ని చక్కగా పూలతో అలంకరించి, విగ్రహాన్ని రకరకాల పుష్పాలతో ముస్తాబు చేయడం పరిపాటి. ప్రస్తుతం పూలు దొరకడం కష్టమైంది. కానీ ముస్లిం వ్యాపారులు వీటిని దూర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. వాటిని అందమైన పూల మాలలుగా తయారుచేసి మండపాల నిర్వాహకులకు అందజేస్తున్నారు. ఇందులో ఆదాయాన్ని అస్సలు ఆశిస్తలేరు. విఘ్నేశ్వరుడిని హిందూ భక్తులు ఆరాధించేందుకు పరోక్షంగా తమవంతు సాయం చేస్తున్నారు.

మతసామరస్య.. పూలమాల



భెల్ చెక్ పోస్టు వద్ద ఏర్పాటు చేసిన పూలదుకాణాలు

- వినాయక నవరాత్రుల్లో వెల్లివిరుస్తోన్న పరమత సహనం
- హిందువుల పండుగకు ముస్లింల పూల సరఫరా
- ధర గిట్టుబాటుకాకున్నా పరోక్షంగా దేవుడికి సేవ చేస్తున్నామంటున్నా ముస్లింలు
- మండపాల నిర్వాహకులకు సాయం
- గంగా జమునా తహజీబ్‌కు నిదర్శనం

పటాన్‌చెరు, రామచంద్రాపురం: వినాయక నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన మండపాలు ఆధ్యాత్మిక శోభతో పాటు మతసామరస్యాన్ని చాటిచెబుతున్నాయి. హైదరాబాద్ దక్కన్‌లో హిందూ ముస్లిం భాయిభాయి, గంగాజమునా తహజీబ్ విధానానికి అద్దంపట్టే విధంగా మత సహనం కనిపిస్తుంది. హిందువులు ఎంతో పవిత్రంగా నిర్వహించే వినాయక నవరాత్రుల్లో భారీ విగ్రహాలకు వేసే గజమాలలు, పూలదండలు, మండపాల వద్ద నిర్వహించే పూల డెకరేషన్ల పనులన్నీ ఎక్కువగా ముస్లింలే చేస్తున్నారు. జహీరాబాద్, సంగారెడ్డి, సదాశివపేట, నారాయణ్‌ఖేడ్, పటాన్‌చెరు, రామచంద్రాపురం తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వేలాది వినాయక విగ్రహాలకు పూలు సరఫరా చేస్తున్నది ముస్లింలే కావడం విశేషం. నవరాత్రుల నిర్వాహకులతో వీరంతా ముందుగానే ఒప్పందాలు కుదుర్చుకుని నిరంతరం పూలు సరఫరా చేస్తున్నారు. ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం సైజును బట్టి దండను తయారు చేయాల్సి ఉంటుంది. దీంతో ముస్లింలు విగ్రహాల దగ్గరకు వెళ్లి వాటి సైజ్‌లను తీసుకుని ప్రత్యేక పూల మాలలను తయారు చేస్తున్నారు. 15 నుంచి 24ఫీట్ల వరకు ఎత్తు ఉన్న భారీ విగ్రహాలకు దండలను మండపాల్లోనే ముస్లింలు తయారు చేస్తున్నారు. విగ్రహానికి ఎలాంటి అపాయం కలగకుండా నైపుణ్యంతో నిత్యం పూలదండలను మార్చాల్సి ఉంటుంది. అందుకు అనేక ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు వీరు. ఇలా పరోక్షంగా వినాయక మండపాల్లో మతసామరస్యం ప్రబలుతోంది. చిన్నవిగ్రహాల నిర్వాహకులు నిత్యం ముస్లింల దుకాణాల వద్దకే వెళ్లి కొనుగోలు చేస్తున్నారు. ఇక పూల ధరలు చుక్కలనంటాయి. స్థానికంగా పెద్ద ఎత్తున పూలు లభించకపోవడంతో బెంగళూరు, రాజమండ్రి నుంచి వ్యాపారులు దిగుమతి చేసుకుంటున్నారు. ఒక కిలో పూలకు రూ. 200 నుంచి రూ. 300 దాకా వ్యాపారులు వెచ్చించాల్సి వస్తోంది. అయినా దండలను మాత్రం నిర్వాహకులు అడిగిన రేట్లకే తయారు చేస్తున్నారు. ఇందులో గిట్టుబాటు కాకున్నా భగవంతుడికి పరోక్షంగా సేవ చేస్తున్నామన్న భావన ముస్లింల్లో వ్యక్తమవుతోంది.



పటాన్‌చెరు గౌతంనగర్‌లో వినాయకుడికి అలంకరించిన పూలమాల



అశోక్‌నగర్‌లో ఏర్పాటు చేసిన భారీ వినాయక మండపంలో పూల డెకరేషన్

పరోక్షంగా భగవంతుడికి సేవ



వినాయక నవరాత్రుల్లో సహజంగానే పూలు, దండల గిరాకీ పెద్ద ఎత్తున ఉంటుంది. ఈ సంవత్సరం పూల ధరలు భారీగా పెరగడంతో పెద్దగా గిట్టుబాటు కావడం లేదు. ఎక్కువగా గుడిమల్కాపూర్, ఇంద్రారెడ్డిపూలమార్కెట్, రైతుబజార్ల నుంచి పూలు కొనుగోలు చేస్తున్నాం. పెరిగిన పూల ధరలకు అనుగుణంగా దండల రేట్లు పెంచితే కొనుగోలుదారులు ఇబ్బందులు పడుతున్నారు. అందువల్ల లాభం లేకుండానే అమ్ముతున్నాం. భగవంతుడి సేవలో పరోక్షంగా మేము కూడా పాలుపంచుకుంటున్నామన్న సంతృప్తి కలుగుతోంది.

- మహ్మద్ అక్బర్ బాషా, పూలవ్యాపారి, లింగంపల్లి

గిట్టుబాటు కాకున్నా.. నవరాత్రుల్లో ఇబ్బందులు తలెత్తకుండా చేస్తున్నాం



ముందస్తు ఆర్డర్లు తీసుకుని నిత్యం వినాయకులకు రకరకాల పూల దండలను, గజమాలలను జిల్లా వ్యాప్తంగా సరఫరా చేస్తున్నాం. 25ఏళ్లుగా పూలవ్యాపారం నిర్వహిస్తున్నాం. పూలధర విపరీతంగా పెరగడంతో పెద్దగా గిట్టుబాటు కావడం లేదు. అయితే నవరాత్రులకు ఇబ్బందులు ఏర్పడవద్దన్న భావన మాలో ఉంది. గిరాకీ మాత్రం పెద్ద ఎత్తున ఉంది. సరిపడ పూలు మన వద్ద పండకపోవడంతో ఇబ్బందులుపడుతున్నాం. దీనికి తోడు వర్షాల వల్ల తెచ్చిన పూలు వెంటనే వాడిపోతున్నాయి.

- ఎండీ సాహెబ్, పూల వ్యాపారి, సంగారెడ్డి

పిడుగుల కాలం.. జాగ్రత్తగా అడుగు వేద్దాం

- వర్షాకాలంలో పొంచి ఉన్న ప్రమాదం
- సూచనలు పాటిస్తే ప్రమాదం బారి నుంచి తప్పించుకోవచ్చు



కంది : వర్షాకాలం వచ్చిందంటే ఒక పక్క సంతోషం మరో పక్క భయం. వానలు వ్యవసాయానికి ఎంతో మేలు చేస్తాయి. అదే వానల వల్ల భూమ్మీద పడే పిడుగులు రైతులల్లో భయాన్ని కలిగిస్తున్నాయి. ప్రతిసారి వర్షాకాలంలో పిడుగు పాటుతో అనేక మంది ప్రాణాలు కోల్పోతునే ఉంటారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులకు వెళ్లే వారు, పశువులను మేతకు తీసుకెళ్లే వారు పిడుగు పాటుతో ఎక్కువగా మృత్యువాత పడుతున్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతున్నప్పుడు కనీస జాగ్రత్తలు తీసుకుంటే ప్రాణాలను కాపాడుకోవచ్చు. అసలు పిడుగు అంటే ఏమిటి? అదేలాపడుతుంది ఎక్కెడెక్కడ పడే అవకాశాలున్నాయనే విషయాలను తెలుసుకుని అప్రమత్తంగా ఉంటే దాని బారి నుంచి బయటపడే ఆస్కారం ఉంది.

మనుషులపై పడడానికి కారణం ఇదే

అత్యధిక విద్యుత్ కలిగిన పిడుగు మనషుల మీద పడితే వెంటనే ప్రాణాలు పోతాయి. పశువులు మృత్యువాత పడతాయి. చెట్లు కాలిపోతాయి, భవనాలు బీటలు వారి ఆ శబ్దానికి కిటికీల అద్దాలు పగులుతాయి. మానవ శరీరం నుంచి విద్యుత్ ప్రవహిస్తుంది. అందుకే పిడుగు పడే అవకాశం గల పొలాలు, మైదానం వంటి ప్రాంతాల్లో మనిషి ఉంటే అక్కడి మేఘానికి భూమిని చేరడానికి దగ్గర దారి అవటం వల్ల మనిషిపై పిడుగు పడుతుంది.

భూమి మీదే ఎందుకు పడాలి?

మేఘాల్లో ఉత్పత్తి అయిన విద్యుత్ ధనావేశ స్వభావం కలిగి ఉంటుంది. ఈ ఆవేశం కొల్పోయి తటస్థం అయ్యేందుకు సదరు మేఘం అంతే స్థాయిలో గల రుణావేశం కోసం చూస్తుంది. సమాన ధన, రుణ ఆవేశాలు కలిస్తే మేఘం తన ఆవేశాన్ని కొల్పోయి శాంతిస్తుంది. కాగా, ఆకాశంలో ధనావేశానికి మేఘానికి రుణావేశం దొరకదు. అందుకే భూమిని చేరడానికి ప్రయత్నిస్తుంది. అందుకే ఆవేశిత మేఘం తనున్న ప్రాంతంలో భూమిపై ఎత్తయిన ప్రదేశం ద్వారా భూమిని చేరడానికి ప్రయత్నిస్తుంది. ఇందుకోసం మేఘం తనున్న కింది ప్రాంతంలో ఎత్తుగా ఉన్న ప్రదేశాలు చెట్లు, టవర్లు, ఎత్తయిన భవనాలపై రుణావేశాన్ని ప్రేరేపించి తద్వారా భూమి చేరుతుంది. అయితే గాలిలో విద్యుత్ ప్రవహించదు. మేఘం ఆకాశం నుంచి అత్యధిక శక్తితో గాలితో స్వల్ప కాలం శూన్యాన్ని సృష్టించి భూమిని చేరుతుంది. ఈ సందర్భంలో గాలిలో తీవ్రమైన శబ్ద తరంగాలు ఉత్పన్నమై పెద్ద శబ్దాన్ని సృష్టిస్తుంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- పిడుగు సహజంగా ఎత్తైన ప్రదేశాలు తాటి, ఇతర ఎత్తైన చెట్లు, టవర్లు, పెద్ద భవంతులపై పడే అవకాశం ఉంది.
- వర్షం పడుతున్న సమయంలో తప్పనిసరి చెట్టు కిందకి వెళ్లాల్సి వస్తే పెద్ద చెట్టుకి కాస్తంత దూరంలో ఉన్న చిన్న చెట్టు కిందికి వెళ్లాలి.
- పిడుగు పడుతుందని అనుమానించిన సందర్భంలో పశువుల మంద సమీపంలో ఉండకూడదు. గొర్రెలు, బర్రెలు ఇతరత్రా పశువుల మందంపై పిడుగు పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది.
- పొలాల్లో పని చేస్తున్నప్పుడు ఆ ప్రదేశంలో అదేపనిగా ఆకాశంలో మెరుస్తున్నప్పుడు వెంటనే అక్కడి నుంచి కొంచెం దూరం నడుచుకుంటూ వెళ్లాలి. మెరుపు తీవ్రత ఎక్కువై వెంటనే పిడుగుపడే అవకాశముంటే మనుషుల శరీరంపై రోమాలు నిక్కబొడుచుకుంటాయి. ఆ సమయంలో వెంటనే అప్రమత్తమై పొలాల్లో ఒడ్డును అనుకుని నేలపై పడుకోవాలి.
- వర్షం పడుతున్న సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ కొండ చరియల ప్రాంతాల్లో ఉండకూడదు.
- మనుషులకు సమీపంలో పడినప్పుడు మిరమిట్లు గొలిపే కాంతికి చెవులు చిల్లులు పడే శబ్దానికి మూర్ఛపోయే ప్రమాదం ఉంటుంది. అలాంటి వారికి శ్వాస ఆడేలా చేయాలి. చిన్న చిన్న జాగ్రత్తలతో ప్రాణాలు కాపాడుకోవచ్చు.
- ఇంట్లో ఉన్నప్పుడు వర్షం పడితే తలుపులు, కిటికీలు మూసి ఉంచాలి. టీవీ, సెల్‌ఫోన్లు, ఫ్యాన్లు, ఫ్రిజ్‌లు లాంటి విద్యుత్ ఉపకరణాలను వాడకూడదు.
- ఇంటికి విద్యుత్ సరఫరా జరిగే మెయిన్ స్విచ్ ఆఫ్ చేసి ఉంచితే మరీ మంచిది. పిడుగుల సమయంలో ఇనుము, రాగి వస్తువులను దగ్గర ఉంచకూడదు. వాటికి పిడుగులకు ఆకట్టుకునే శక్తి ఎక్కువగా ఉంటుంది.

పిడుగు అంటే..

వివిధ కారణాలతో మేఘాల్లో ఉత్పత్తి అయిన విద్యుత్ భూమికి చేరడాన్నే పిడుగు అని అంటారు. నాలుగు నుంచి ఆరు కిలోమీటర్ల ఎత్తు నుంచి పిడుగులు పడుతుంటాయి. కొన్ని మిలియన్ ఓల్టుల పొటెన్షియల్, 10వేల ఆంపియర్ల విద్యుత్ ప్రవాహంతో సుమారు 35 వేల డిగ్రీల ఉష్ణోగ్రతతో కొన్ని సెకన్ల కాలంలో పిడుగు భూమిని చేరుతుంది. ఇంతటి తీవ్రత కలిగిన పిడుగు మనుషులపై, పశువులపై, చెట్లపై పడినప్పుడు మండిపోవడం మనం చూస్తూనే ఉన్నాం. పిడుగు పడుతున్నప్పుడు మెరుపు, శబ్ధం ఒకే సారి ఉత్పత్తవుతుంది. మెరుపు మన కళ్లకు వెంటనే చక్‌మనిపించినా మన నుంచి పిడుగు ఉత్పత్తి స్థానాన్ని బట్టి 4నుంచి 8సెకండ్ల కాలంలో తీవ్రమైన శబ్దం వినిపిస్తుంది. మెరుపు ఒక పెద్ద తీగకు రెమ్మల కనిపించినా ప్రధానంగా భూమిని చేరే పిడుగు మాత్రం రెండు లేదా మూడు ఇంచుల వ్యాసంతో ఉంటుంది. పిడుగు సెకన్‌కు 3లక్షల కిలో మీటర్లు ప్రయాణిస్తే, దాని ధ్వని సెకండ్‌కు 340 మీటర్లు మాత్రమే ప్రయాణిస్తుంది. మెరుపు (కాంతి) మెరిసిన కొద్దిసేపటికీ ఉరుము వినిపిస్తుంది. కానీ చాలా మందికి ఈ విషయం తెలియక ఉరుము వినపడినప్పుడే పిడుగు పడిందని భయపడుతుంటారు. నిజానికి అది కొన్ని సెకన్ల క్రితం పడిన పిడుగు శబ్దమే.

'భిన్న పరీక్ష' నుంచి కచ్చితంగా ప్రశ్నలు

భిన్న పరీక్ష

ప్రస్తుత పోటీ పరీక్షల్లో భిన్న పరీక్ష విభాగానికి సంబంధించిన ప్రశ్నలు రెండు లేదా మూడు తప్పనిసరిగా ఉంటున్నాయి. ఎస్‌ఐ తదితర పరీక్షల్లో ఈ విభాగం నుంచి 8 లేదా 10 ప్రశ్నలు కచ్చితంగా వస్తున్నాయి. కాబట్టి రీజనింగ్‌లో ఈ టాపిక్ చాలా ముఖ్యమైంది. ఈ టాపిక్‌కు సంబంధించిన ప్రశ్నల్లో నాలుగు లేదా ఐదు పదాలు/ పదాల జతలు / సంఖ్యలు/ వర్ణమాల అక్షరాల సమూహాలను ఇస్తారు. ప్రశ్న & సమాధానాలుగా ఇచ్చే ఎ, బి, సి, డిల్లో ఒకటి మినహా మిగిలినవన్నీ ఒకే లక్షణంతో ఉంటాయి. ఆ విధంగా భిన్నంగా ఉండే పదం/ పదాల జత/ సంఖ్య/ వర్ణమాల అక్షరాల సమూహాన్ని సమాధానంగా గుర్తించాలి. అంటే ఇచ్చిన ఎ, బి, సి, డిల్లో భిన్నంగా ఉన్న దానిని తొలగించాలి.

ఈ విభాగంలో మూడు మోడల్స్ ఉన్నాయి. అవి..

1. పదాలతో భిన్న పరీక్ష
2. భిన్నమైన సంఖ్యను కనుక్కోవడం
3. భిన్నమైన వర్ణమాల అక్షరాల సమూహాన్ని గుర్తించడం

మోడల్ - 1
పదాలతో భిన్న పరీక్ష

ఇందులో రెండు రకాలు ఉన్నాయి. అవి..

టైప్ 1: నాలుగు పదాలు ఇచ్చి భిన్నమైన దానిని సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 2: నాలుగు పదాల జతలను ఇచ్చి భిన్నమైన జతను సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 1

1. ఎ) భరతనాట్యం బి) కూచిపూడి సి) భాంగ్రా డి) యక్షగానం
సమాధానం: సి
వివరణ: భాంగ్రా మినహా మిగిలినవన్నీ శాస్త్రీయ నృత్యాలు. భాంగ్రా జానపద నృత్యం.

2. ఎ) అక్టోబరు బి) నవంబరు సి) డిసెంబరు డి) జనవరి
సమాధానం: బి
వివరణ: నవంబరు మినహా మిగిలిన నెలలకు నెలకు రోజులు 31. కానీ, నవంబరు నెలలో 30 రోజులు మాత్రమే ఉంటాయి.

3. ఎ) ముఖ్యమంత్రి బి) లోక్‌సభ సభ్యుడు సి) రాజ్యసభ సభ్యుడు డి) ప్రధానమంత్రి
సమాధానం: ఎ
వివరణ: ముఖ్యమంత్రి మినహా మిగిలిన వ్యక్తులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వారు.

4. ఎ) కోహిమా బి) ఇంఫాల్ సి) అగర్తల డి) పట్నా
సమాధానం: డి
వివరణ: పట్నా మినహా మిగిలినవన్నీ వివిధ ఈశాన్య రాష్ట్రాల రాజధానులు

5. ఎ) పెల్లాగ్రా బి) బెరిబెరి సి) ఎనీమియా డి) గాయిటర్
సమాధానం: డి
వివరణ: గాయిటర్ మినహా మిగిలనవన్నీ విటమిన్ లోపంతో వస్తాయి. కానీ, గాయిటర్ వ్యాధి మాత్రం అయోడిన్ లోపంతో వస్తుంది.

6. ఎ) బ్యాడ్మింటన్ బి) చెస్ సి) క్యారమ్స్ డి) బిలియర్డ్స్
సమాధానం: ఎ
వివరణ: బ్యాడ్మింటన్ తప్ప మిగిలినవి ఇండోర్ గేమ్స్

7. ఎ) మే బి) జూన్ సి) జూలై డి) ఆగస్టు
సమాధానం: బి
వివరణ: జూన్ మినహా మిగిలిన అన్ని నెలలకు నెలకు 31 రోజులు ఉంటాయి.

8. ఎ) నైల్ బి) ఓల్గా సి) నయాగరా డి) అమెజాన్
సమాధానం: సి
వివరణ: నయాగరా మినహా మిగిలినవన్నీ నదుల పేర్లు. నయాగరా అనేది జలపాతం.

9. ఎ) గుండె బి) నేత్రం సి) చెవి డి) కాలు
సమాధానం: ఎ
వివరణ: గుండె తప్ప మిగిలినవి జతగా ఉంటాయి.

10. ఎ) నియాసిన్ బి) ట్రిప్సిన్ సి) థయామిన్ డి) రైబోఫ్లోవిన్
సమాధానం: ఎ



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

వివరణ: ట్రిప్సిన్ మినహా మిగిలినవన్నీ విటమిన్ పేర్లు. ట్రిప్సిన్ అనేది ఎంజైమ్.

11. ఎ) బంతి బి) చేమంతి సి) తామర డి) గులాబి
సమాధానం: సి
వివరణ: తామర మినహా మిగిలిన పువ్వులన్నీ భూమి మీద పెరుగుతాయి. తామర నీటిలో పెరుగుతుంది.

12. ఎ) పోలెండ్ బి) గ్రీస్ సి) స్పెయిన్ డి) కొరియా
సమాధానం: డి
వివరణ: కొరియా మినహా మిగిలిన దేశాలు యూరప్ ఖండంలోనివి. కానీ, కొరియా ఆసియా ఖండానికి సంబంధించిన దేశం.

13. ఎ) చెన్నై బి) హైదరాబాద్ సి) బెంగళూరు డి) లక్నో
సమాధానం: డి
వివరణ: లక్నో మినహా మిగిలినవన్నీ వివిధ దక్షిణ భారత రాష్ట్రాల రాజధానులు. లక్నో మాత్రం ఉత్తర భారతంలోని రాష్ట్రానికి సంబంధించిన రాజధాని.

14. ఎ) కివి బి) గద్ద సి) పెంగ్విన్ డి) ఆస్ట్రిచ్
సమాధానం: బి
వివరణ: గద్ద మినహా మిగిలిన పక్షులు ఎగరలేనివి. గద్ద ఎగిరే పక్షి.

15. ఎ) గోధుమ బి) ఆవాలు సి) వేరుశనగ డి) వరి
సమాధానం: డి
వివరణ: వరి మినహా మిగిలినవన్నీ రబీ పంటలు. వరి ఖరీఫ్ పంట

16. ఎ) బైకాల్ బి) ధాల్ సి) చిలక డి) థార్
సమాధానం: డి
వివరణ: థార్ మినహా మిగిలినవన్నీ వివిధ సరస్సుల పేర్లు. థార్ అనేది ఎడారి.

17. ఎ) కోణార్క్ బి) మధురై సి) ఎల్లోరా డి) దిల్వారా
సమాధానం: సి
